


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 123 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 7 నవంబర్ 2024 | వెల : 4/-




### అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అత్యంత వృద్ధుడు

- 78 ఏళ్ల వయస్సులో గెలుపొందిన ట్రంప్
- ఒకే టర్మ్‌లో రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్న మొదటి వ్యక్తి ట్రంప్
- కమలాహారిస్‌పై విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్
- రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్న ట్రంప్..

## పదెకరాలకే

# రైతు భరోసా!

- మార్గదర్శకాలు సిద్ధం అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకోనున్న సర్కార్
- నెలాఖరులోపు పెట్టుబడి సాయం షురూ.
- పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది
- పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు చేసేందుకు సర్కారు సన్నద్ధం



హైదరాబాద్

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబ ్రోసాపై దృష్టి సారించింది. పెట్టుబడి సాయం కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు తీపి కబురు చెప్పింది. రైతు భరోసాకు పదెకరాల వరకు కటాఫ్ విధించాలని నిర్ణయించింది. ఈమేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘం నివేదికను సమర్పించినట్టు తెలిసింది. నివేదికలోని కీలకమైన మార్గదర్శకాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. గత బీఆర్ఎస్ సర్కారు ఐదేండ్లలో రైతు బంధు పేరిట దాదాపు రూ.20వేల కోట్లను వ్యవసాయేతర భూములకు ఇచ్చి ప్రజా సొమ్మును వృధా చేసిందని పెట్టుబడి సాయంలో 96శాతం రైతులకు మేలు - మిగతా3లో



## సైబర్ మోసాలపై

# అవగాహన

- ఆ పని చేసి కోట్ల రూపాయలు వెనక్కి తెప్పించాం: మంత్రి శ్రీధర్ బాబు..
- టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయి
- ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారు
- "సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి

హైదరాబాద్

సైబర్ సెక్యూరిటీ వార్షిక సమ్మిట్–2024 (హ్యాక్ 2.0)ను జ్యోతి ప్రజ్వలన చేసి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కోసం చిత్రీకరించిన వీడియోలను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ సమ్మిట్ ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. - మిగతా3లో

## బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదు



- కుటుంబ సర్వే పేరుతో కేసీఆర్ మోసం చేస్తే, కులగణన పేరుతో కాంగ్రెస్ మోసం చేస్తోంది: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలు నెరవేర్చారా? అని నిలదీత
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని మండిపాటు
- రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



## నిలిచిపోయిన మద్యం సరఫరా

హైదరాబాద్

సాంకేతిక సమస్య కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మద్యం సరఫరా నిలిచిపోయింది. మద్యం డిపోల నుంచి డీలర్లు మద్యం తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం మద్యం సరఫరా పూర్తిగా ఆన్‌లైన్ ద్వారానే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో డీలర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం రాత్రిలోపు సర్వర్ సమస్య పరిష్కారమయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.



### మధ్యతరగతి విద్యార్థులకు శుభవార్త..

- పీఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్రం ఆమోదం
- ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి'
- దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు
- రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ

### గత ప్రభుత్వం ఇచ్చిన టెండర్‌పై

## సర్కార్ కీలక నిర్ణయం

- 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం
- మెఘా ఇంజనీరింగ్ కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ జీవో జారీ
- హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు
- త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఇంటి స్థలం ఉన్నవారికి

# ప్రాధాన్యం



- ఇందిరమ్మ ఇళ్ల మార్గదర్శకాలు
- ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్లాన్
- ఇప్పుడు అమలు చేయబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో ఎత్తు.
- ప్రస్తుతానికి అందరికీ రేషన్ కార్డులు లేనందున ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దీన్ని చేర్చడం లేదు
- తర్వాత విడుత నుంచి మాత్రం రేషన్ కార్డు కంపల్సరీ చేయబోతున్నట్టు స్పష్టం

హైదరాబాద్

తెలంగాణలో ఇప్పటి వరకు ప్రభుత్వ పథకాలు అమలు ఒక ఎత్తు అయితే ఇప్పుడు అమలు చేయబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకం మరో ఎత్తు. ఎక్కువ మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అందుకే నిబంధనల్లో కాస్త సడలింపులు ఇస్తోంది. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి సిద్ధమవుతున్న మంత్రి ప్రకటించారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మాట్లాడిన గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ గుడ్ న్యూస్ చెప్పారు. రేషన్ కార్డు లేకపోయిన పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అయితే మొదటి విడతకు మాత్రమే ఇది పరిమితం అవుతుందని తెలిపారు మంత్రి. ప్రస్తుతం జరుగుతున్న కుటుంబ సర్వే పూర్తి అయిన తర్వాత అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతానికి అందరికీ రేషన్ కార్డులు లేనందున ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో దీన్ని చేర్చడం లేదన్నారు. - మిగతా3లో



### 370 అధికరణ పునరుద్ధరణపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదం

- విపక్ష బీజేపీ సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళం మధ్య ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం
- ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి
- జమ్మూకశ్మీర్‌కూ స్పెషల్ స్టేటస్ కావాలి
- ఉప ముఖ్యమంత్రి చౌదరి

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన అత్యంత వృద్ధుడు

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం ఖాయమైంది. సీఎన్ఎన్ నివేదిక ప్రకారం రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ 276 ఎలక్టోరల్ ఓట్లను గెలుచుకోగా, డెమొక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ 223 ఓట్లను మాత్రమే పొందారు. విస్కాన్సిన్‌లో గెలుపుతో ట్రంప్ మ్యాజిక్ ఫిగర్ (270) దాటాడు. ఈ ఎన్నికల్లో విజయం ద్వారా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టబోతున్న ట్రంప్.. పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.

ప్రముఖ వ్యాపారవేత్త, రియాల్టీ స్టార్ నుంచి రాజకీయ స్టార్ గా ఎదిగిన ట్రంప్ గతంలోనే తొలిసారి అధ్యక్షుడు అయ్యారు. 2020లో జోబైడెన్ చేతిలో ఓడిపోయారు. అయితే ఈసారి కమలాహారిస్‌పై విజయం సాధించి... అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన అత్యంత వృద్ధుడిగా నిలిచారు. ఆయన ఇప్పుడు 78 ఏళ్ల వయస్సులో రెండోసారి గెలుపొందారు.

అధ్యక్షుడిగా ఉండి ఓడిపోయిన తర్వాత... ఆ తదుపరి ఎన్నికల్లో గెలిచిన రెండో వ్యక్తి ట్రంప్. ఇప్పటి వరకు గెలిచిన వారిలో అత్యంత వృద్ధుడు ట్రంప్. ప్రస్తుతం ట్రంప్ వయస్సు 78. జోబైడెన్ 77 ఏళ్లకు గెలిచి 81 ఏళ్ల వయస్సులో అధ్యక్ష పదవి నుంచి దిగిపోతున్నారు.

2016లో హిల్లరీ క్లింటన్ కంటే పాపులర్ ఓటింగ్‌లో వెనుకబడిన ట్రంప్... ఎలక్టోరల్ కాలేజీలో విజయం



సాధించాడు. పాపులర్ ఓటులో ఓడి ఎలక్టోరల్ కాలేజీ ద్వారా గెలిచిన మొదటి రిపబ్లికన్ అధ్యక్షుడు ట్రంప్.

నేరారోపణలు ఎదుర్కొంటూ అధ్యక్ష పదవిలో ఉన్న మొదటి వ్యక్తి ట్రంప్. ట్రంప్ మొదటిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్నారు. ఒకే టర్మ్‌లో రెండుసార్లు అభిశంసన ఎదుర్కొన్న మొదటి వ్యక్తి ట్రంప్.

**ట్రంప్‌కు కాంగ్రెస్ పార్టీ అభినందనలు..**

**సక్సెస్ కావాలని రాహుల్ ఆకాంక్ష..!**

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్‌ను కాంగ్రెస్ పార్టీ అభినందనలు తెలిపింది.'ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి ముందుకు సాగేందుకు ఎదురు చూస్తున్నాం' అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం పేర్కొన్నారు. లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీ.. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్‌కు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టనున్న ట్రంప్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అధ్యక్ష ఎన్నికల్లో ఓటమి పాలైన డెమొక్రటిక్ పార్టీ నేత కమలా హ్యారిస్ భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలని పేర్కొన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్.. దేశ అధ్యక్ష ఎన్నికల్లో తన డెమొక్రటిక్ పార్టీ ప్రత్యర్థి కమలా హ్యారిస్ పై విజయం దిశగా అడుగులేస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికతో అమెరికా-భారత్ మధ్య అంతర్జాతీయంగా బలమైన సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం బలోపేతం అవుతుంది. దీర్ఘకాలికంగా ప్రజాతంత్ర విలువలు, ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి' అని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# 370 అధికరణ పునరుద్ధరణపై అసెంబ్లీలో తీర్మానం ఆమోదం

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను పునరుద్ధరించేందుకు ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కేంద్రం చర్చలు జరపాలని కోరుతూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఒక తీర్మానాన్ని బుధవారంనాడు ఆమోదించింది. విపక్ష బీజేపీ సభ్యుల తీవ్ర వ్యతిరేకత, సభలో గందరగోళం మధ్య ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో తీర్మానం ఆమోదం పొందినట్టు స్పీకర్ ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి సురిందర్ కుమార్ చౌదరి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి చౌదరి మీడియాతో మాట్లాడుతూ, 2019లో జమ్మూకశ్మీర్ నుంచి ఊడలాక్కున్న ప్రత్యేక ప్రతిపత్తి గురించే తాము మాట్లాడుతున్నామని, బీజేపీకి నార్కో టెస్ట్ జరిపితే వాళ్లు కూడా ఇదే మాట అంటారని ఆ పార్టీపై మండిపడ్డారు. జమ్మూకశ్మీర్‌లో బయట నుంచి వచ్చిన వారు ఆస్తులు కొనుగోలు చేస్తుండటంతో కేంద్ర పాలిత ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులపాలవుతున్నారని అన్నారు. బయట నుంచి వచ్చిన వారు ఉద్యోగాలు పొందుతున్నారని చెప్పారు. జమ్మూకశ్మీర్ ప్రజల భవిష్యత్తును పరిరక్షించేందుకు తాము ఈ తీర్మానం



ప్రవేశపెట్టినట్టు చెప్పారు. "బీహార్, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని బీజేపీ ప్రామిస్ చేసింది. వాళ్లు రాముడి పేరు (అసెంబ్లీలో) తెచ్చారు. వాళ్లకు మేము చెప్పదలచుకున్నది ఒకటే. ప్రతి ఒక్కరికి హక్కులు ఉంటాయి. జమ్మూకశ్మీర్‌కూ స్పెషల్ స్టాటస్ కావాలి. లెఫ్టినెంట్ గవర్నర్ హయాంలో రాజౌరి, చినాబ్ వ్యాలీ, కథువా, సాంబలో ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టారా?" అని చౌదరి ప్రశ్నించారు.

**తీర్మానం ఏం చెప్పింది?**

జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కల్పించే 370వ అధికరణను తొలగించడం ఏకపక్షమని జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానం పేర్కొంది. "జమ్మూకశ్మీర్ ప్రజల గుర్తింపు, సంస్కృత, హక్కుల పరిరక్షణకు రాజ్యాంగ పరమైన హామీలను ప్రత్యేక ప్రతిపత్తి కల్పించింది. దీని ప్రాధాన్యతను మరోసారి లెజిస్టేటివ్ అసెంబ్లీ బలంగా చాటుతోంది. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక పత్రిపత్తి కల్పించే 370వ అధికరణను ఏకపక్షంగా తొలగించడంపై ఆందోళన వ్యక్తం చేస్తోంది" అని ఈ తీర్మానం పేర్కొంది. కాగా, ఈ తీర్మానాన్ని బీజేపీ విపక్ష నేత సునీల్ శర్మ సహా ఆ పార్టీ సభ్యులు వ్యతిరేకించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని సునీల్ శర్మ అన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ ప్రసంగంపై చర్చ అని తమకు చెప్పి సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టడటం ఏమిటని నిలదీశారు. తీర్మానానికి నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ మద్దతు పలికాయి. విపక్ష సభ్యులు మాట్లాడడానికి ముందుకు రాకపోతే ఓటింగ్‌కు పెడతానని స్పీకర్ అబ్దుల్ల రహీమ్ పేర్కొనడం, విపక్ష సభ్యులు వెనక్కి తగ్గకపోవడంతో మూజువాణి ఓటుకు స్పీకర్ ఆదేశించారు. 2019లో నరేంద్ర మోదీ ప్రభుత్వం 370వ అధికరణను రద్దు చేసి, జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగు విభజించింది.

# ఢిల్లీలో కొనసాగుతున్న వాయు కాలుష్యం

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం కొనసాగుతోంది. రోజురోజుకూ కాలుష్యం తీవ్రమవుతోంది. కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరో వైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. దేశ రాజధాని నగరంలో బుధవారం ఉదయం 8 గంటల సమయంలో గాలి నాణ్యత సూచి 358గా నమోదైంది. అలీపూర్‌లో ఏక్యూఐ 372గా, బావన ప్రాంతంలో 412, ద్వారకా సెక్టార్ 8లో 355, ముంద్కాలో 419, నజాఫ్‌గఢ్ ప్రాంతంలో 354, న్యూ మోతి భాగ్‌లో 381, రోహిణిలో 401, పంజాబి బాగ్‌లో 388, ఆర్కేపురంలో 373గా ఏక్యూఐ నమోదైంది. ఆయా ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో ఉన్నట్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పేర్కొంది. కాలుష్యం నేపథ్యంలో విజిబులిటీ సైతం తగ్గింది. పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కమ్మేసింది. వివేక్ విహార్, ఆనంద్ విహార్, ఇండియా గేట్ తదితర ప్రాంతాల్లో 500 మీటర్ల వరకు దృశ్యమానత తగ్గింది. పెరుగుతున్న కాలుష్యంతో ప్రజల కళ్లల్లో మంటలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులుపడుతున్నారు. ఈ క్రమంలో వైద్య నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ



వహించాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచిస్తున్నారు.

ఇంట్లోనే ఉండి యోగా, ప్రాణాయామం చేయాలని సూచిస్తున్నారు. ఢిల్లీలో వాయుకాలుష్యం పెరుగుతోందని ఢిల్లీ ప్రభుత్వ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్ పేర్కొన్నారు. కాలుష్యాన్ని తగ్గించడంపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు. కాలుష్య స్థాయిని తగ్గించేందుకు సంబంధిత ఏజెన్సీలన్నీ చురుగ్గా పని చేస్తున్నాయని.. కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో శీతాకాల కార్యాచరణ ప్రణాళిక కింద వివిధ శాఖలు, ఏజెన్సీలు చేస్తున్న పనులను మంగళవారం సమీక్షించనున్నట్లు గోపాల్ రాయ్ పేర్కొన్నారు. ఇందులో అవసరాన్ని బట్టి తగిన చర్యలు తీసుకునేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించనున్నారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోంది.

# నీతి తప్పి ఉంటే ఎంతో సంపాదించవచ్చు

**బెంగళూరు:** నలభై ఏళ్లకిందటే మంత్రిని అయ్యాను, సంపాదనే లక్ష్యమైతే ఎంతో సంపాధించేవాన్ని కానీ నిజాయితీ, నైతికతను నమ్మాను, అటువంటిది 14 ఇంటి స్థలాలకోసం తప్పు చేస్తానా..? అంటూ సీఎం సిద్దరామయ్య ప్రశ్నించారు. మంగళవారం శిగ్గావి నియోజకవర్గ పరిధిలోని చందాపుర బహిరంగసభలో ఆయన మాట్లాడుతూ 40ఏళ్లుగా రాజకీయాల్లో కాదు మంత్రి పదవితోపాటు ఎన్నో కీలకమైన హోదాలలో కొనసాగాను. ఆరున్నరేళ్లుపాటు ముఖ్యమంత్రిగా ఉన్నా... అటువంటిది 14 ఇంటిస్థలాలకోసం తప్పు చేస్తానా..? ఎవరైనా నమ్ముతారా..? అంటూ ప్రశ్నించారు. తప్పు చేయకున్నా, తప్పుడు ఆరోపణలతో తనపై కుట్ర పన్నారన్నారు. ప్రజలు ఇటువంటివాటికి అవకాశం ఇవ్వరన్నారు. యడియూరప్పను రాజకీయంగా ముగించేందుకు బసవరాజ్ బొమ్మై ప్లాన్ చేశారని, యడియూరప్పతో కలసి ఉంటూనే కోలుకోలేని రాజకీయం



చేశారన్నారు. ప్రధాని నరేంద్రమోదీ అబద్ధాల కోరు అని, ఒకప్పుడు కుమారస్వామి వ్యాఖ్యానించారని, రెండోసారి మోదీ ప్రధాని అయితే దేశం వీడుతానని దేవెగౌడ ప్రకటించారని, ప్రస్తుతం ఆయనతోనే వారంతా చెట్టాపట్టాల్ వేసుకున్నారన్నారు. బీజేపీ అధ్యక్షుడు విజయేంద్ర చెక్‌లో లంచం తీసుకున్నారని, నా గురించి మాట్లాడతారన్నారు. విజయేంద్ర ఎలా సంపాదించింది బీజేపీకే చెందిన యత్నాళ్, రమేశ్ జార్కిహొళిలు వివరించారన్నారు.

15సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టా...

శిగ్గావి శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగిభావి రిసార్ట్‌లో కురుబ సామాజికవర్గ ముఖ్యులతో ప్రత్యేక సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ 15సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టానని ఇకపై సాధ్యమో కాదో తెలియదన్నారు. కాగినెలె స్వామీజీకి ప్రచారానికి రావద్దని కోరానన్నారు. ఒకవేళ స్వామీజీ వస్తే మీరంతా కాంగ్రెస్?కు మద్దతు ఇవ్వాలన్నారు. తనపై ఎటువంటి ఆరోపణలు లేవని, అయినా అవమానాలు భరిస్తున్నానన్నారు. తనపై కుట్ర చేసినవారిలో బసవరాజ్ బొమ్మై, యడియూరప్ప, దేవెగౌడ కుమారులు, అశోక్ వంటివారంతా కలిశారన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేకే తనపై అవినీతి కుట్ర పన్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.


## మధ్యతరగతి విద్యార్థులకు శుభవార్త

**న్యూఢిల్లీ:** ఉన్నత విద్యా సంస్థల్లో చేరాలనే ఆసక్తి ఉన్నా ఆర్థిక ఇబ్బందుల వల్ల వారి తమ కలలను సాకారం చేసుకోలేకపోతున్న మధ్య తరగతి విద్యార్థులకు కేంద్రం చల్లటి కబురు చెప్పింది. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసేందుకు 'పీఎం విద్యాలక్ష్మి' పథకానికి కేంద్ర క్యాబినెట్



బుధవారంనాడు ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. పీఎం విద్యాలక్ష్మి పథకం కింద ఉన్నత విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పొందిన వారు ఆయా సంస్థల్లో చదువుకునేందుకు 'విద్యా లక్ష్మి పథకం' ద్వారా రుణాలు పొందవచ్చు. ఈ రుణాలకు కొలేటరల్, గ్యారంటర్ అవసరం లేదని క్యాబినెట్ సమావేశానంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు. దేశవ్యాప్తంగా 860 ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకూ రుణం పొందవచ్చు. రుణంలో 75 శాతం బ్యాంకులకు కేంద్రం గ్యారెంటీ ఇస్తుంది. ఈ పథకం కింద ఏటా గరిష్టంగా 22 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారని కేంద్ర మంత్రి చెప్పారు. వార్షిక కుటుంబ ఆదాయం రూ.8 లక్షల వరకూ ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు. రూ.10 లక్షల వరకూ 3 శాత వడ్డీ రాయితీ కల్పించనున్నారు. పీఎం వద్యాలక్ష్మి పోర్టల్ ద్వారా విద్యార్థులు నేరుగా రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ విద్యార్థి ఉన్నత విద్యతకు దూరం కాకూడదనేదే ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలిపారు.

## మహిళ, కుమార్తె, కుమారులు కాల్పుల్లో మృతి..
## మరో చోట భర్త మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు




**లక్నో:** మహిళ, ఆమె కుమార్తె, కుమారులు కాల్పుల్లో మరణించారు. ఇంట్లోని బెడ్ రూమ్స్‌లో వారి మృతదేహాలను పోలీసులు గమనించారు. గంట తర్వాత నిర్మాణ స్థలం వద్ద ఆమె భర్త మృతదేహాన్ని గుర్తించారు. ఆ వ్యక్తి తన కుటుంబ సభ్యులను గన్‌తో కాల్చి చంపి ఆ తర్వాత కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. భదాయిని ప్రాంతంలో నివసించే రాజేంద్ర గుప్తా ఇంటి తలుపులు మంగళవారం ఉదయం తెరుచుకోలేదు. ఆ ఇంట్లోకి వెళ్లి చూసిన పని మనిషి షాక్ అయ్యింది. రాజేంద్ర గుప్తా భార్య 45 ఏళ్ల నీతూ, పిల్లలైన 25 ఏళ్ల నవనీంద్ర, 16 ఏళ్ల గౌరాంగి, 15 ఏళ్ల ఏళ్ల శుభేంద్ర గుప్తా కాల్పుల గాయాలతో మరణించారు. కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. పోస్ట్‌మార్టం కోసం మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గంట తర్వాత ఒక నిర్మాణ స్థలం వద్ద రాజేంద్ర గుప్తా మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. నిద్రిస్తున్న భార్య, పిల్లలను కాల్చి చంపిన తర్వాత అతడు కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

మరోవైపు పలు హత్య కేసుల్లో నిందితుడిగా ఉన్న రాజేంద్ర గుప్తా ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రెండో భార్య అయిన నీతూతో గొడవ వల్ల ఆమెతోపాటు పిల్లలను చంపినట్లు అనుమానిస్తున్నారు. అయితే రాజేంద్రకు సుమారు పది ఇళ్లు ఉన్నాయని, నెలకు లక్షల్లో అద్దె వస్తుందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆస్తి వివాదం కోణంలో కూడా దర్యాప్తు చేస్తామని చెప్పారు

## ఆ వాహనాలు నడిపేవారికి ప్రత్యేక లైసెన్స్ అక్కర్లేదు

**ఢిల్లీ:** సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కీలకతీర్పునిచ్చింది. ఎల్ఎంవి (లైట్ మోటార్ వెహికల్) డ్రైవింగ్ లైసెన్స్ తో 7500 కిలోల లోపు ట్రాన్స్పోర్ట్ వాహనాలు కూడా నడపొచ్చు అని తీర్పులో వెల్లడించింది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ పీఎస్



నరసింహ, జస్టిస్ పంకజ్ మిథాల్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పును వెల్లడించాయి. 7500 కిలోల కంటే తక్కువ బరువు ఉన్న రవాణా వాహనాన్ని నడిపేందుకు ప్రత్యేక డ్రైవింగ్ లైసెన్స్ అక్కర్లేదని తీర్పునిచ్చింది. లైట్ మోటార్ వెహికల్ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనం నడపడమే ప్రమాదాలకు ప్రధాన కారణమనే వాదనను సుప్రీం తోసిపుచ్చింది. ఇందుకు సంబంధించి ఎలాంటి స్పష్టమైన డేటా తమ వద్ద లేదని తెలిపింది. 7,500 కిలోలకు పైగా ఉన్న రవాణా వాహనాలను నడిపేందుకు ప్రత్యేక అనుమతి అవసరం లేదని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ల్ఎంవీ కేటగిరీలోని ట్రాన్స్‌పోర్టు వాహనాలను డ్రైవ్ చేసేవారికి ప్రత్యేకంగా ఎలాంటి లైసెన్సు అవసరం లేదు. 7,500 కేజీల లోపు బరువున్న వాహనాలను కూడా ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్లు నడపవచ్చు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ఎల్ఎంవీ డ్రైవింగ్ లైసెన్స్ హోల్డర్లు ట్రాన్స్‌పోర్టు వాహనాలను నడపడం కారణమంటూ ఇటీవల వస్తున్న ఆరోపణలను కోర్టు ప్రస్తావించింది. ఈ రెండింటికీ సంబంధం లేదని తెలిపింది. మోటారు వాహనాల చట్టం 1988లో పేర్కొన్న అదనపు అర్హత ప్రమాణాలుదాని కింద రూపొందించిన నియమాల ప్రకారం మధ్యస్థ/భారీ రవాణా వాహనాలు 7,500 కేజీల కంటే ఎక్కువ స్థూల బరువు కలిగిన ప్రయాణికుల వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొంది.

## 36 గంటల్లోగా డిక్లరేషన్ ఇవ్వండి..
## అజిత్ పవార్ వర్గానికి సుప్రీం ఆదేశం

**ముంబై:** ఎన్‌సీపీ గుర్తు 'గడియారం' వివాదంపై అజిత్ పవార్ సారథ్యంలోని నేషలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు ఇచ్చింది. గడియారం గుర్తు వివాదం ఇంకా సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్నట్టుగా 36 గంటల్లోగా ప్రముఖ వార్తాపత్రికల్లో, ముఖ్యంగా మరాఠీ భాషా పత్రికల్లో డిక్లరేషన్ ఇవ్వాలని బుధవారంనాడు ఆదేశించింది. అజిత్ పవార్ వర్గానికి గడియారం గుర్తును కేటాయించడాన్ని శరద్ పవార్ నేతృత్వంలోనే ఎన్‌సీపీ-ఎస్‌పీ వర్గం సుప్రీంకోర్టును ఇటీవల ఆశ్రయించింది. దీనిపై గతంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడా అజిత్ వర్గం పాటించలేదని, అసలు వివాదంపై స్పష్టత ఇవ్వకుండానే గడియారం గుర్తు వినియోగించుకుంటున్నారని శరద్ పవార్ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి కోర్టులో తన వాదనను వినిపించారు. అజిత్ పవార్ వర్గం తమ ఆదేశాలను పాటించడంలో జాప్యం చేస్తుండటాన్ని ధర్మాసనం సైతం గుర్తించింది. 36 గంటల్లోగా గడియారం గుర్తు వివాదం ఇంకా కోర్టు పరిశీలనలోనే ఉన్నట్టు మరాఠీ సహా ప్రముఖ పత్రికల్లో పబ్లిక్ నోటీసులు ఇవ్వాలని, వాటిని కోర్టుకు చూపించాలని ఆదేశించింది. నిర్దిష్ట షరతులకు లోబడి గడియారం గుర్తును వినియోగించుకునేందుకు అజిత్ వర్గాన్ని అనుమతిస్తూ, తదుపరి విచారణను నవంబర్ 13వ తేదీకి వాయిదా వేసింది.

# గత ప్రభుత్వం ఇచ్చిన టెండర్‌పై సర్కార్ కీలక నిర్ణయం

**హైదరాబాద్ :** గోదావరి ఫేజ్ 2లో భాగంగా హైదరాబాద్ శివార్లలో గత ప్రభుత్వం తలపెట్టిన కేశవాపురం రిజర్వాయర్ టెండర్ల విషయంలో సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. 2017లో ఇచ్చిన కేశవాపురం కాంట్రాక్టును రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గోదావరి జలాలను కొండపోచమ్మసాగర్ నుంచి కేశవాపురం రిజర్వాయర్‌కు అక్కడి నుంచి హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల పేరిట గత ప్రభుత్వం ప్రాజెక్టును డిజైన్ చేసిన విషయం తెలిసిందే. మెఘా ఇంజనీరింగ్? కంపెనీకి ఇచ్చిన ఈ కాంట్రాక్టును రద్దు చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవెలప్‌మెంట్ ఇంజనీరింగ్ విభాగం బుధవారం జీవో జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో కేశవాపురం రిజర్వాయర్.. అందులో భాగంగా చేపట్టే పనులకు అయ్యే దాదాపు రూ.2 వేల కోట్ల ఖర్చు ఆదా కానుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**కొత్త ప్రతిపాదనలు**

అదే ఖర్చుతో గోదావరి ఫేజ్ 2 స్కీమ్‌ను మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల వరకు పొడిగించి, హైదరాబాద్ గ్రేటర్ సిటీ తాగునీటి అవసరాలకు తాగునీటిని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగు నీటిని సరఫరా చేయటంతో పాటు జంట జలాశయాలకు 5 టీఎంసీల నీటిని అందించేలా మల్లన్నసాగర్ నుంచి బహుళ ప్రయోజనాలుండేలా 15 టీఎంసీల నీటిని పంపింగ్ చేసే ప్రాజెక్టు చేపట్టాలని ఇటీవలే రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. త్వరలోనే ఈ పనులకు టెండర్లు పిలవాలని హైదరాబాద్ వాటర్ బోర్డ్ అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

**ఆరేళ్లు అయినా...**

పాత టెండర్ల ప్రకారం ఎల్లంపల్లి నుంచి వచ్చే గోదావరి నీళ్లను మల్లన్నసాగర్ నుంచి కొండపోచమ్మ సాగర్‌కు అక్కడి నుంచి లిఫ్ట్ చేసి కేశవాపురం చెరువును నింపుతారు. కేశవాపురం చెరువును 5 టీఎంసీల నీటిని నిల్వ చేసే రిజర్వాయర్‌గా నిర్మించనున్నారు. అక్కడి నుంచి ఘన్‌పూర్? మీదుగా హైదరాబాద్‌కు 10 టీఎంసీల తాగునీటి అవసరాలకు సరఫరా చేసేలా ప్లాన్‌ను సిద్ధం చేశారు. అయితే ఆరేండ్లైె పనులు ప్రారంభంకానీ పరిస్థితి. భూసేకరణ చిక్కులతో పాటు అనాలోచితమైన అలైన్మెంట్ కారణంగా పనులు ముందుకు సాగలేదు. గత ప్రభుత్వం అటవీ భూములు, రక్షణ శాఖ భూముల నుంచి ప్రాజెక్టును డిజైన్ చేయటం, ఎంచుకున్న పైపులైన్ రూట్ సరిగ్గా లేకపోవటంతో పనులు ముందుకు సాగలేదని రేవంత్ సర్కార్ చెబుతోంది. గత ప్రభుత్వం హయాంలో ఈ టెండర్లను మెఘా కంపెనీ దక్కించుకుంది. అయితే టెండర్లను దక్కించుకున్నప్పటికీ పనులు చేపట్టకుండా మేఘా కంపెనీ వదిలేసింది.

**టెండర్లు రద్దు చేస్తూ...**

2017 నాటి ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం పనులు చేపట్టలేమని.. 2024 ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం అంచనాలను సవరించాలని మెఘా కంపెనీ ఇటీవలే ప్రభుత్వానికి లేఖ రాసింది. రేట్ల పెంపును తిరస్కరించటంతో పాటు ఇప్పటి వరకు పనులు చేపట్టని కారణంగా మెఘా కంపెనీకి కేటాయించిన టెండర్లను రద్దు చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తక్కువ ఖర్చుతో గ్రేటర్ సిటీకి తాగునీటి సరఫరాతో పాటు ఉస్మాన్ సాగర్?, హిమాయత్ సాగర్? నీటిని నింపేందుకు ఎక్కువ భాగం గ్రావిటీతో వచ్చేలా కొత్త అలైన్మెంట్ ప్రకారం పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

# పదెకరాలకే రైతు భరోసా!

-మొదటిపేజీ తరువాయి

చేసేందుకు సర్కారు సిద్ధమవుతున్నదని సీఎం రేవంత్రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పుడు గత సర్కార్ హయాంలో రాళ్లు, రప్పల భూములు, గుట్టలు, హైవేలు, రోడ్లు, వెంచర్లు, భూసేకరణ కింద పోయిన భూములకు వేల కోట్ల రూపాయలు రైతుభరోసా కింద వథాగా చెల్లించినట్లు తేల్చింది.

**వానాకాలం నుంచా? యాసంగి నుంచా?**

రైతులకు పంట పెట్టుబడి సాయం ఈ నెలాఖరు నుంచి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. కానీ దాన్ని వానాకాలం నుంచి లెక్కగట్టి ఇస్తారా? లేక ఈ యాసంగి నుంచి రైతు భరోసా జమ చేస్తారా? అనే విషయంలో స్పష్టత లేదు. అయితే రైతు భరోసాకు నిధులను సర్దుబాటు చేయాలంటూ ఆర్థిక శాఖను సీఎం రేవంత్రెడ్డి ఇప్పటికే ఆదేశించినట్టు సమాచారం. ఎప్పటి మాదిరిగానే ఒక ఎకరా నుంచి మొదలుపెట్టాలనీ, డిసెంబర్ నెలాఖరు వరకైనా సరే రైతుల ఖాతాలకు నిధుల జమ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్టు అధికారిక వర్గాలు తెలిపాయి. వాస్తవానికి దసరా తర్వాత నుంచే రైతు భరోసా పంపిణీ చేయాలని తొలుత ప్రభుత్వం భావించింది. కానీ, అప్పటికే రుణమాఫీ కోసం రూ.18 వేల కోట్లు రైతులకు విడుదల చేసింది. దీంతోపాటు మరికొన్ని స్కీములకు నిధులు సర్దుబాటు చేయాల్సి వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీంతో రైతు భరోసా వాయిదా పడుతూ వస్తున్నది. అయితే డిసెంబర్ నెలలో జరగనున్న స్థానిక ఎన్నికల కంటే ముందే రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయనున్నట్టు సమాచారం. ప్రతి 10 రోజులకు రూ.1,500 కోట్ల నుంచి రూ. 2 వేల కోట్ల చొప్పున జమ చేసేలా 45 రోజుల్లో కనీసం రూ.7 వేల కోట్లు జమ చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. రాష్ట్ర వ్యవసాయ శాఖ సాగు లెక్కల ప్రకారం 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈ నేపథ్యంలో రైతు భరోసాలో దుబారాను కట్టడి చేసినా పెట్టుబడి సాయం కోసం దాదాపు రూ. 7వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.



**విస్తృత అభిప్రాయ సేకరణ పూర్తి**

ఇప్పుడున్న లెక్కల ప్రకారం ఏడెనిమిది ఎకరాల రైతులకు అంటే దాదాపు 96 శాతం మందికి రైతుభరోసా అందుతుంది. దీనిపై ప్రభుత్వం ఇప్పటికే క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి, ఎన్ని ఎకరాల వరకు ఇవ్వాలనే దానిపై జిల్లాల్లో సభలు నిర్వహించి అభిప్రాయ సేకరణ పూర్తి చేసింది. చాలా మంది రైతులు 10 ఎకరాల వరకు పెట్టుబడి సాయం ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. మరికొంతమంది రైతులు ఏడున్నర ఎకరాల వరకు ఇవ్వాలని సూచించారు. అందరి అభిప్రాయాలు తీసుకున్న మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే కటాఫ్ ఎంతవరకు పెట్టాలనే దానిపై మార్గదర్శకాలకు సంబంధించిన ముసాయిదాను సిద్ధం చేసినట్టు సమాచారం. రైతులు, రైతు సంఘాలు, వివిధ పార్టీల అభిప్రాయాలు ఇప్పటికే తెలుసుకున్నందున, అవసరమైతేనే అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. అసెంబ్లీ సమావేశాలను కూడా ఈ నెల మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నప్పటికీ శాసనమండలి చైర్మెన్, అసెంబ్లీ స్పీకర్ విదేశీ పర్యటనలో ఉండటంతో వారు తిరిగిరాగానే ఆ సమావేశాలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సమావేశాల్లో రైతు భరోసా మార్గదర్శకాలపై చర్చించే అవకాశం ఉంది. మొత్తానికి వ్యవసాయేతర భూములకు ఎట్టిపరిస్థితుల్లోనూ రైతుభరోసా ఇవ్వొద్దని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్టు వినికిడి. వ్యవసాయ భూముల్లో వెంచర్లు చేసి ప్లాట్లుగా మార్చిన వాటికి నాలా కిందనే పరిగణించనున్నారు. రోడ్లు, ఇరిగేషన్, ఇండ్లు ఇతరత్రా వ్యవసాయేతర భూములకు మళ్లిన వాటిని రైతు భరోసా జాబితా నుంచి తీసేయాలని నిర్ణయించారు. దీంతో చాలా వరకు నిధుల దుర్వినియోగం తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తున్నది.

## నువ్వు ఎప్పుడు జైలుకు పోతావో చూస్కో..

# మంత్రి పొంగులేటికి కేటీఆర్ వార్నింగ్

**హైదరాబాద్ :** వాడు అరెస్టు అయితడు.. వీడు అరెస్టు అయితడు అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు.. అసలు నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. వీడు జైలుకు పోతడు.. వాడు జైలుకు పోతడు అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు పోతావో చూస్కో.. నువ్వు హెూం మంత్రివా.. డీజీపీవా.. నువ్వు ఎవడు.. ఎవరు అరెస్టు అయితరు.. ఎప్పుడు అరెస్టు అయితరు అని చెప్పడానికి..? నువ్వు, నీ ముఖ్యమంత్రి కేక్ కోసుకుని తిన్నట్టు కోసుకొని తినండి. రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి చేయండి. నీ కుటుంబ కంపెనీకి వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి దండుకో. కానీ జైలుకు మాత్రం వేరేవాళ్లు వెళ్లాలి. ఇదేనా నీ నీతి.. నీ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి..? అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారు. రేవంత్ రెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమృత్ టెండర్లను కూడా పొంగులేటి కంపెనీకి ఇచ్చారు. రాఘవ కంపెనీని కూడా గతంలో రేవంత్ రెడ్డి తిట్టాడు. ఇప్పుడు మాత్రం ఆ కంపెనీకి పనులు ఇస్తున్నాడు. మూసీని కూడా




టెండర్లు కాకముందే మేఘాకు ఇవ్వాలని అన్ని ఏర్పాట్లు చేసేశారని కేటీఆర్ తెలిపారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ సోదాలపై ఇప్పటి వరకు ఎందుకు బీజేపీ మాట్లాడటం లేదు. అదానీతో మీ సంబంధాలు ఏ విధంగా బలపడుతున్నాయో మాకు తెలుసు. మీ కుంభకోణాలను బయటపెడుతున్నందుకు మమ్మల్ని ఇబ్బంది పెట్టే పని చేస్తారు. అయిన సరే ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటాం. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో ఈడీ దాడులపై ఇప్పటి వరకు స్పందించకపోవటం అంటే బీజేపీ, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యిందన్నది స్పష్టంగా తెలిసిపోతుంది. ఎవ్వరు, ఎప్పుడు అరెస్ట్ అవుతారో మంత్రి చెబుతాడా..? వీళ్లు ప్రభుత్వం నడుపుతున్నారా%ౌ%సర్కస్ నడుపుతున్నారా..? అని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మండిపడ్డారు.

## బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదు



సమగ్ర కుటుంబ సర్వే పేరుతో ఆనాడు కేసీఆర్ మోసం చేస్తే... ఇప్పుడు కులగణన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నాలు చేస్తోందని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకం కాదని, కానీ కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధి కోసం కులగణన చేస్తోందని విమర్శించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన 21 హామీలను నెరవేర్చారా? అని ప్రశ్నించారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... బీసీ డిక్లరేషన్ నెరవేర్చకుండా కులగణన అంటూ కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకపోవడం వెనుక లోగుట్టు ఏమిటో చెప్పాలని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్... ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలన్నారు. కోర్టుల పేరుతో ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్‌లో ఎంతమంది బీసీలు ఉన్నారని నిలదీశారు. రిజర్వేషన్లపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణనపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కులగణన చేపడుతున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీకి కులగణనపై మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. ఈ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ఎక్కడకు రమ్మన్నా తాము సిద్ధమే అన్నారు.

## సైబర్ మోసాలపై అవగాహన

-మొదటిపేజీ తరువాయి

టెక్నాలజీ పెరిగి నేటి సమాజంలో సైబర్ దాడులు పెరిగిపోతున్నాయని మంత్రి అన్నారు. ప్రజలకు మాయమాటలు చెప్పి వారి జేబులు ఖాళీ చేయాలని కేటుగాళ్లు నిరంతరం కొత్త ఎత్తులు వేస్తున్నారని చెప్పారు. ఈ సమ్మిట్ ద్వారా ప్రజలకు సైబర్ మోసాలపై మరింత అవగాహన కల్పించే అవకాశం ఉంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు. హ్యాక్ 2.0 కార్యక్రమానికి టాలీవుడ్ నటుడు అడివి శేష్ సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. "సైబర్ నేరాల నిర్మూలనకు హ్యాక్ సమ్మిట్‌లో నిపుణుల సూచనలు, సలహాలు కీలకం అవుతాయి. సైబర్ సెక్యూరిటీకి వారి అమూల్యమైన సూచనలు ఎంతో అవసరం. సైబర్ నేరాలు కట్టడి చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా మంచి ఫలితాలను సాధిస్తున్నాం. హైదరాబాద్ రియల్ గ్లోబల్ సైబర్ సిటీగా రూపొందుతోంది. ప్రజా శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది. సైబర్ మోసాలకు గురి కాకుండా తెలంగాణ ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉంది. మనల్ని మోసం చేసేందుకు కేటుగాళ్లు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. మాటలు చెప్పి బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తారు. అపరిచితుల నుంచి వచ్చే ఎటువంటి ఫోన్ కాల్స్, మెయిల్స్ లేదా మెసేజ్‌లకు స్పందించవద్దు. ఒకవేళ స్పందిస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదును ఇట్టే మాయం చేస్తారు. ఈ సైబర్ నేరాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే కోట్ల రూపాయలు రికవరీ చేసి బాధితులకు అందజేశాం" అని చెప్పారు.

## ఇంటి స్థలం ఉన్నవారికి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

తర్వాత విడుత నుంచి మాత్రం రేషన్ కార్డు కంపల్సరీ చేయబోతున్నట్టు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ఎప్పుడే ప్రారంభించిన ప్రభుత్వం తొలి విడతలో ఇంటి స్థలం ఉండి గృహాలు లేని వారిపై ఫోకస్ పెట్టింది. వీళ్లకు ఇళ్లు కట్టించే ఇచ్చే బాధ్యత భుజాన వేసుకుంది. రెండో విడతలో స్థలం కూడా లేని వారికి ఇళ్లు కట్టించి ఇస్తారు. నవంబర్ ఆరు నుంచి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రారంభమవుతుంది. దీని కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించారు. ఒకసారి సమాచారం సేకరించిన తర్వాత దాని ఆధారంగా గ్రామసభలు ఏర్పాటు చేసి అర్హులను నిర్ణయిస్తారు. నవంబర్ 15వ తేదీ నుంచి 20 మధ్య ఈ గ్రామసభలు జరగనున్నాయి. గ్రామస్థలు సమక్షంలో అర్హులు ఖరారైన తర్వాత వారికి స్థలం కేటాయిస్తారు. కేంద్రం చెప్పిన నిబంధనల ప్రకారం 80 గంజాల వరకు స్థలం ఇస్తారు. ఆయా గ్రామాల్లో స్థలం అందుబాటులో ఉంటే సరేసరి లేకుంటే కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఇస్తారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అక్రమాలకు అవకాశం లేకుండా ఉండేందుకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో పర్యవేక్షణకు అధికారులను ప్రభుత్వం నియమించనుంది. ఈ నిర్మాణాలకు ఉచితంగా ఇసుక, రాయితీపై మిగతా నిర్మాణ సామగ్రి సప్లై చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నియోజకవర్గానికి తొలి దశలో 3,500 ఇళ్లు కేటాయించి అవి నిర్మాణాల పూర్తి అయిన తర్వాత రెండో విడత లబ్ధిదారులను ఎంపిక చేస్తారు. ఇలా ఐదేళ్లలో తెలంగాణ వ్యాప్తంగా 20 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

### ఎమ్మెల్యేలకు ఎదురు తిరిగిన ద్వితీయ శ్రేణి నాయకులు

**నల్గొండ :** సమగ్ర కుటుంబ సర్వేపై పార్టీ కార్యకర్తల్లో అవగాహన కల్పించి గ్రామాల్లో ప్రజలకు వివరించేందుకు అధికార కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల వారీగా కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశాలకు ఆయా జిల్లాల పరిధిలోని ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. మూడు రోజుల కిందట నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నల్గొండ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ హాజరయ్యారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (నల్గొండ ఎమ్మెల్యే), మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఈ సమావేశానికి గైర్హాజర్ అయ్యారు. సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించాలన్న అంశాలపై ముఖ్య కార్యకర్తల కోసం నిర్వహించిన సమావేశంలో కేడర్ అంతా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై, హామీల విస్మరణపై భగ్గు మంది. ఎమ్మెల్యేలను నిలదీస్తూ ముఖ్య కార్యకర్తలు మాట్లాడిన వీడియో ఒకటి మంగళవారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ ఈ వీడియోను వైరల్ చేస్తోంది. పార్టీ పరిస్థితిపై మాట్లాడేందుకు అవకాశం వచ్చిన జిల్లా కాంగ్రెస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ప్రభుత్వ పాలనపై విరుచుకు పడింది. నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచర నాయకుడు మాజీ జెడ్పీటీసీ సభ్యుడు గుమ్మల మోహన్ రెడ్డి ముందుగా ఈ అంశాలను లేవనెత్తారు. ఆయనను మరికొందరు నాయకులు కూడా అనుసరించి తమ గోడును వెళ్లబోసుకున్నారు. అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పది నెలల పాలనా కాలం ముగిసినా అమలు చేయకపోవడాన్ని నిరసించారు. పెన్షన్లు ఎందుకు పెంచలేదు..? గ్యాస్ డబ్బులు ఎందుకు రావడం లేదు..? ఉచిత కరెంటు ఇంకా అందరికి అందడం లేదు. ఆరు గ్యారంటీలేమయ్యాయి..? అంటూ వారు ఎమ్మెల్యేలను నిలదీశారు. " కేడర్ అంతా ఊరూరూ.. పల్లె పల్లెకు తిరిగి పనిచేస్తేనే మీరు ఎమ్మెల్యేలుగా గెలిచారు. కానీ, పార్టీ ఇచ్చిన హామీలు ఏవీ అమలు కావడం లేదు. ఊళ్లలో ప్రజల ముందు తలెత్తుకోలేక పోతున్నాం.." అంటూ ముఖ్య కేడర్ అసంతృప్తి వ్యక్తం చేసింది. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ వరి ధాన్యం దిగుబడులు వచ్చాయి. కొనుగోలు కేంద్రాల్లో ఇరవై రోజులుగా రైతులు పడిగాపులు గాస్తున్నారు. ఎందుకు త్వర త్వరగా ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం లేదంటూ రైతులు వేస్తున్న ప్రశ్నలకు సమాధం చెప్పలేక పోతున్నామని వాపోయారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచే పౌరసరఫరాల శాఖా మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నా లాభం లేకుండా పోయిందని విరుచుకుపడ్డారు. సన్నాలకు ఇస్తామన్న రూ.500 బోనస్ సంగతి కూడా మర్చిపోయారని, నిత్యం భారీగా కురుస్తున్న వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లోని కల్లాల్లో ధాన్యం తడిచిపోయిన రైతులను చూస్తుంటే వారిని ఎలా సమాధాన పరచాలో తెలియడం లేదని .. ఈ అంశాలన్నింటినీ ఎమ్మెల్యేలు మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం విశేషం.

# చరిత్రలో నిలిచిపోయేదే సమగ్ర కుటుంబ సర్వే..



**ప్రగతి ప్రణాళికల రూపకల్పనకే సమగ్ర సర్వే..**
**రాజేంద్రనగర్ లో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వే..**
**సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి..**
**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,నవంబర్ 06** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు ప్రజలందరూ సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం మైలార్ దేవ్ పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో సమగ్ర కుటుంబ సర్వేను టి.ప్రకాష్ గౌడ్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అసలైన నిరుపేదలకు అందించేందుకు సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టిందని దీనికి ప్రజలంతా సహకరించాలని సర్వే కోసం మీ ఇంటికి వచ్చే అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి సహకరించాలని ప్రజలకు సూచించారు.ఈ సర్వేలో ఒక కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తారని, దాని వల్ల ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అర్హత ఉన్నవారు మాత్రమే పొందే అవకాశం ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ సర్వే చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు.పూర్తి సమాచారం కోసం ఏర్పాటు చేసిన ఈ సర్వే ను ప్రతి కుటుంబ యజమాని పూర్తిస్థాయిలో అర్థం చేసుకొని సహకరించాలని ఆయన కోరారు.విద్య,ఉపాధి, సామాజిక, రాజకీయ ఆర్థిక ప్రణాళికల కోసం సర్వే చేపట్టినట్లు తెలిపారు రేషన్‌కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. దీని వల్ల ఎలాంటి కార్డులు పోవని స్పష్టం చేశారు.అధికారులు కూడా ప్రజల నుండి కచ్చితమైన వివరాలను సేకరించాలని,ప్రజలు కూడా అధికారులకు సహకరించి వివరాలు అందించాలని సూచించారు.

**పకడ్బందీగా సర్వే నిర్వహిస్తాం ...**
**– రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్**

బుధవారం నుండి 8 తేదీ వరకు హౌస్ సర్వే నిర్వహించి యజమానుల పేర్లను నమోదు చేసి ఇంటింటికీ స్టిక్కర్ అతికించడం జరుగుతుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవికుమార్ తెలిపారు.9వ తేదీ నుంచి ప్రభుత్వం రూపొందించిన నిర్దిష్టమైన ఫారంలో ఇంటిలోని ప్రతి ఒక్కరి సమగ్ర సామాజిక,విద్య,ఉపాధి,ఉద్యోగ, రాజకీయ కుల గణన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్యూమరేటర్లు,సూపర్ వైజర్లకు ప్రజలు సంపూర్ణ సమాచారాన్ని అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించాలని అన్నారు.మొదటి రోజు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ని సుమారు 94650 గృహాలకు గాను సర్వే చేపట్టేందుకు 630 మంది ఎన్యూమరేటర్లు,54 మంది సూపర్వైజర్లను వినియోగిస్తున్నట్లు తెలిపారు.సర్వేను పకడ్బందీగా చేపట్టేందుకు ప్రతి 12 మంది ఎన్యూమరేటర్లకు ఒక్కో సూపర్ వైజర్?ను నియమించారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ ను నియమించినట్లు తెలిపారు.

# యేసయ్యను ప్రార్థించి పొందుకునే వారిగా ఉండాలి






**పాస్టర్ హెప్సి భాస్కర్**

**రాజేంద్రనగర్,నవంబర్06** క్రైస్తవ ఆధ్యాత్మిక జీవితాన్ని జీవిస్తూ యేసయ్య మార్గంలో నడుస్తున్న వారు ఆయనను కనిపెట్టుకుంటూ వెంబడించినప్పుడు విజయం చేకూరుతుందని బండ్లగూడ జాగీర్ కు చెందిన బెతేల్ పవర్ మినిస్ట్రీస్ పాస్టర్ హెప్సీ భాస్కర్ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని ఇశ్రాయేలు క్రైస్ట్ మినిస్ట్రీస్ లో ఆ సంఘ నిర్వాహకురాలు పాస్టర్ పద్మ ఇశ్రాయేలు ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ పాస్టరమ్మల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న పాస్టర్ హెప్సీ భాస్కర్ యేసయ్య మార్గంలో అనేకమంది ఉన్నప్పటికీ ఆయన సేవ చేయడానికి ఏర్పరచుకున్న పాస్టరమ్మ లందరు ప్రార్థించే వారిగా ఉండాలన్నారు.బైబిల్ లో మరియ ప్రార్థించి ఏ విధంగా కనిపెట్టి ప్రార్థనలకు ఫలితాలు పొందిందో ఆ విధంగా పాస్టరమ్మలు తమ మనవులను దేవుని వద్ద ప్రార్థించి పొందుకునే వారిగా ఉండాలన్నారు.ఈ సదస్సుకు రాజేంద్రనగర్ పాస్టరమ్మల సంఘం ఉపాధ్యక్షురాలు పాస్టర్ ఎస్. ఏసుమణి అధ్యక్షత వహించి నడిపించారు.పాస్టర్ సువార్తమ్మ ఆరాధనలో నడిపించగా,పాస్టర్ కె. స్పందన, పాస్టర్ ఎన్ స్వర్ణ,పాస్టర్ పావనీలు పాటలు పాడారు.పాస్టర్ పల్లవి దేవుడు తన జీవితంలో చేసిన మేలులను గురించి సాక్ష్యం చెప్పి దేవుని మహిమ పరిచారు.పాస్టరమ్మల సంఘం నివేదికను సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్.స్వర్ణ రాజారామ్ వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ పాస్టరమ్మల సంఘం అధ్యక్షురాలు పాస్టర్ పి.అనురాధ స్వర్ణకుమార్, పాస్టర్ పద్మ పాస్టర్ సిహెచ్ లీనా కుమారి,పాస్టర్ డి. జయపాల్, పాస్టర్ కవితపాల్,పాస్టర్ ప్రవీణ కుమారి, పాస్టర్ ప్రవీణ శ్రీకాంత్,పాస్టర్లమ్మలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# రాజకీయ అనుభవశాలి రంగా

గోగినేని రంగనాయకులు... ఈ పేరు అంతగా ప్రాచుర్యం లేనిది. ఈ పేరు చెపితే దేశంలో గుర్తు పట్టే వారు దాదాపు ఉండక పోవచ్చు. ఆయన ఒక నిబద్ధత కలిగిన పాతతరం రాజకీయ నాయకులు.ఆయనను భారత రైతాంగ ఉద్యమపితగా భావిస్తారు.సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి ఎక్కిన ప్రజాప్రతినిధి. లోక్‌సభలోనూ, ఇటు రాజ్యసభలోనూ 60 ఏళ్ళు రైతుల పక్షాన పోరాడిన నాయకులు. రాజకీయ అవగాహన కలిగిన వారికి ఇప్పుడు ఆయనెవరో స్ఫురణకు వచ్చి ఉంటుంది. రైతాంగ విధానాలకు మద్దతు నిచ్చిన ఆయనే సుధీర్ఘ రాజకీయ నేపథ్యం ఉన్న ఆచార్య ఎన్.జి.రంగా. ఆచార్య రంగా (నవంబరు 7, 1900 – జూన్ 9, 1995) భారత స్వాతంత్ర్య సమర యోధులు, పార్లమెంటు సభ్యులు, రైతు నాయకుడు. 1935లో తొలిసారి కేంద్ర శాసనసభకు సభ్యులై అప్పటి నుంచి మరణించే వరకు నిరంతరం పార్లమెంటేరియన్ గానే కొనసాగారు. రంగా, 1900, నవంబరు 7 న గుంటూరు జిల్లా నిడుబ్రోలులో గోగినేని నాగయ్య, అచ్చమాంబ దంపతులకు జన్మించారు. నిడుబ్రోలులో ప్రాథమిక విద్యను ముగించుకొని, గుంటూరు ఆంధ్రా క్రిష్టియన్ కళాశాల నుండి పట్టభద్రు లైనారు. 1924లో భారతీ దేవితో రంగా వివాహం జరిగింది. 1926 లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయం నుండి అర్థ శాస్త్రములో బి.లిట్ పొంది భారత దేశానికి తిరిగి వచ్చిన తర్వాత మద్రాసు లోని పచ్చయప్ప కళాశాలలో ఆర్థిక శాస్త్ర ఆచార్యునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ప్రధానంగా హేతువాది. 1930లో మహాత్మా గాంధీ పిలుపుకు స్పందించి రంగా భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1933లో రైతు కూలీ ఉద్యమానికి నేతృత్వం వహించారు. కిసాన్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారు. రైతుకూలీల పరిస్థితిపై గాంధీతో చారిత్రాత్మక చర్చలు జరిపారు. ఈ చర్చలలోని ముఖ్యాంశాలపై "బాపు దీవెనలు" అన్న పేరుతో రంగా ఒక పుస్తకాన్ని వెలువరించారు.ఆంధ్రలో తొలిసారి రాజకీయ పాఠశాలలను ప్రారంభించిన ఖ్యాతి రంగాదే. నిడుబ్రోలులో రామనీడు పేరుతో రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసారు.1933వ సం.లో రంగా స్థాపించిన రాజకీయ విద్యాలయాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రులు నారా చంద్రబాబు నాయుడు , కొణిజేటి రోశయ్య కూడా రంగా శిష్యులే. ఆ పాఠశాల గత మధుర స్మృతులకు సజీవ సాక్ష్యంగా నేటికి నిడుబ్రోలులో కొనసాగుతుంది. తొలి రాజకీయ పాఠశాలలో పుచ్చలపల్లి సుందరయ్యతో సహా కొందరు కమ్యూనిసులూ పాల్గొన్నారు. రంగా ఆంగ్లంలోను, తెలుగులోను మంచి రచయిత. 'హరిజన నాయకుడు' అనే నవల కూడా రాశారు. ఆంధ్ర రాజకీయాలలో గాంధీ అనుచరుడిగా పట్టాభి సీతారామయ్య ఉండగా, రంగా గాంధీకి సన్నిహితుడు కాలేక పోయారు. అయినా పార్టీ సిద్ధాంత పరంగా గాంధేయుని గానే కొనసాగారు. సుభాస్ చంద్రబోస్ అంటే ఇష్టపడేవారు.1937 నుంచి వాహిని అనే పత్రికను నడిపారు.1938 నాటికే ఇందూలాల్ యాగ్నిక్‌తో కలిసి కిసాన్ సభలు నిర్వహించారు. ప్రకాశం పంతులుతో కలిసి ఆంధ్ర రాజకీయాలలో కీలక పాత్ర వహించిన రంగాకు చాలా మంది శిష్యులు ఉండేవారు.గౌతు లచ్చన్న, పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, కందుల ఓబుల రెడ్డి, చేగిరెడ్డి బాలిరెడ్డి, ఎన్.వి. నాయుడు, నీరుకొండ రామారావు, బీశెట్టి అప్పారావు, పి.రాజగోపాల నాయుడు ఇత్యాదులు ఎందరో రంగా పిలుపు నందుకొని రాజకీయాలలో ప్రవేశించారు. స్వాతంత్ర్య పోరాటంలో నిర్విరామంగా పాల్గొన్న రంగా అనేక పర్యాయాలు జైలు పాలయ్యారు. జైళ్ళలోకూడా రాజకీయ ఖైదీలకు పాఠశాలలు నిర్వహించారు. ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో ఉన్నత విద్యాభ్యాసం చేశారు.మద్రాసు లోని పచ్చయప్పాస్ కళాశాలలో ఆర్థిక శాస్త్రాచార్యుడిగా చేరి నాలుగేళ్ళ పాటు ఉన్నప్పుడు రంగాకు విద్యార్థిగా అన్నాదొర్కె తమిళనాడు ముఖ్యమంత్రి) ఉండేవారు. రంగా, అంతర్జాతీయ వ్యవసాయ ఉత్పత్తిదారుల సమాఖ్య వ్యవస్థాపకులలో ఒకరు. 1946లో కోపెన్ హేగెన్‌లో జరిగిన ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ సదస్సులో, 1948లో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక సంస్థ సదస్సులోనూ, 1952లో ఒట్టావాలో జరిగిన అంతర్జాతీయ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులోను, 1954లో న్యూయార్కులో జరిగిన ఇంటర్నెషనల్ పెజెంట్ యూనియన్, 1955లో టోక్యోలో జరిగిన ఆసియన్ కాంగ్రెస్ ఫర్ వరల్డ్ గవర్నమెంటు లోను భారత దేశం తరఫున ప్రతినిధిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం తొలి ఎన్నికలు వచ్చేనాటికి ముఠా తగాదాల కారణంగా రంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చి కృషీకార్ లోక్ పార్టీ స్థాపించారు. ఆ ఎన్నికలలో చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో మాత్రమే కృషీకార్ లోక్ పార్టీ అభ్యర్థులు గెలిచారు. తరువాత సహకార రంగ వ్యవసాయానికి బద్ధ వ్యతిరేకి అయిన రాజాజీతో కలిసి స్వతంత్ర పార్టీని స్థాపించారు. రంగా స్వతంత్ర పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులై ఒక దశాబ్దం పాటు నిర్వహించారు. 1962 సార్వత్రిక ఎన్నికలలో పార్టీ 25 స్థానాలలో గెలిచి బలమైన ప్రతి పక్షముగా రూపుదిద్దు కొన్నది.

## సంపాదకీయం

# బలవుతున్న పసితనాలు

అసమాన సమాజంలో అందరి ప్రాణాలకు ఒకే విలువ ఉండదు. కొందరి ప్రాణాలు ఒకరోజు పేపర్‌లో వచ్చే సింగిల్ కాలమ్ వార్త. ఇవాళ్టి పేపర్.. రేపటికి చెల్లని కాగితం అయినప్పుడు ఆ ప్రాణాల విలువ ఎంత? అయితే, మారి సెల్వరాజ్ ఆ పేపర్ ముక్కకు విలువ ఇచ్చాడు. ఎవరికీ పట్టని ఆ ప్రాణాల గురించి చర్చించాడు. నిర్దాక్షిణ్య సమాజంలో బలవుతున్న పసి తనాలను కళ్లకు కట్టినట్టు చూపించాడు. స్కూల్‌కు వెళ్లే పిల్లలు ప్రతి రోజు ఇంటి బెల్ కోసం ఎంతగా ఎదురుచూస్తారో.. సెలవు వచ్చిందంటే అంతకంటే ఎక్కువ సంతోషపడతారు. కానీ, 12ఏళ్ల శివనందన్, శేఖర్‌లు సెలవులు వస్తే అరటి తోటల్లో గెలలు మోసే పని చేయాలి. ఇష్టం లేకున్నా..తీసుకున్న అప్పు కోసం.. తల్లికి ఇచ్చిన మాట కోసం చెరువులో ఈత కొట్టడం, చేను, చెలకల్లో తిరగడం, ఆడుకోవడాన్ని ఫణంగా పెట్టాలి. చివరికి అప్పిచ్చిన వ్యాపారి దురాశతో ప్రాణాలూ ఫణంగా పెట్టాలి. పేదరికం దుర్మార్గమైనది. నిష్కర్షగా చావును స్లో మోషన్‌లో చూపిస్తుంది. నిస్సహాయత నిండిన మాన సిక చిత్రవధను మెల్లిగా దేహమంతా ఎక్కిస్తుంది. అమాయకపు పసితనాన్ని, స్వచ్ఛమైన బాల్యాన్ని క్రూరంగా ముక్కలు చేస్తుంది. ఏం సినిమా ఇది!? 'వాళై' చూస్తే ఎవరో బంధించినట్టు మనసు గింజుకుంటుంది. లేదూ? మారి సెల్వరాజ్.. ఈ చేదు ప్రాపంచిక వాస్తవాన్ని కళ్ల ముందు పరిచాడు. అందుకే, కొట్టిపారేయలేని నిజాలను కాదనలేక సినిమా చూస్తూ చలించిపోతాం. 1990ల్లో జరిగిన ఓ యదార్థ ఘటన ఆధారంగా ఈ సినిమా తీశారు. దక్షిణ తమిళనాడులోని ఓ మారు మూల ప్రాంతంలో కథ నడుస్తుంది. పాత్రలతో పాటు అరటితోటలు కూడా సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. పచ్చిక బయళ్లు, నీటి కాలువలు, బురద, పచ్చని తోటలు, కోళ్లు, మేకలు, ఆవులు, పెంకుటి ళ్లు.. పల్లె సహజ సోయగం సినిమాలో క్యాప్చర్ చేశారు. అంతే సహజమైన పల్లె మనసులు, పిల్లల పసితనం ఈ సినిమాలో కనిపిస్తాయి. పల్లెల్లోని బలీయమైన జీవితాలూ దర్శనమిస్తాయి. ఈ సినిమాలో కొన్ని సీన్ల గురించి కచ్చితంగా చెప్పుకోవాలి. సినిమా మొదలైన కొన్ని నిమిషాలకే ఊరిలో ఓ ముసలాయన మరణిస్తాడు. అప్పుడు శివనందన్, శేఖర్‌ల పొట్టి సంభాషణ.. సినిమా మొత్తం ఎలా సాగనుందో స్పష్టం చేస్తుంది. ముసలోడి చావుతో ఈ రోజు గెలలు కోయాల్సిన పని లేదని అంటాడు శివనందన్. కానీ, రేపు వెళ్లాల్సిందేనని గుర్తు చేస్తాడు శేఖర్. రేపు కూడా ఎవరో ఒకరు చస్తే బాగుండేది. నీకోసం రోజూ ఒకరు చస్తారు మరి! సెలవు వచ్చి ఏం లాభం, గెలలు కోయడానికి వెళ్లాలి.. స్కూల్ ఉన్నది కాబట్టే సెలవుల్లో ఇలా వెళ్తున్నాం. సెలవులు లేకుంటే స్కూల్‌కు పంపియ్యకుండా గెలల పనిలోనే ఉండాల్సి వచ్చేది!! అంటూ చెబుతాడు శేఖర్..గెలలు కోయడానికి వెళ్తూ.. క్లాసులోనూ వాటిని మోస్తున్న ఫీలింగ్‌తో ఉండే శివనందన్ టాపర్. పూంగొడి మేడంను ఆరాధిస్తాడు. ఆరాధన సినిమా లో చిరంజీవి టైపు ఇష్టపడుతున్నట్లు ముద్దుగా చెబుతాడు. కొన్ని రోజులు పూంగొడి మేడం కర్చీఫ్ ను వెంటపెట్టుకుని తిరుగుతాడు. శివనందన్ బా ల్యంలో కొంత ఊరట పూంగొడి మేడం ఎపిసోడే. శివనందన్ నిర్లక్ష్యంతో ఆవు పొలంలో పడిందని బ్రోకర్ ఇంటిమీదికి వచ్చి రభస చేయడంతో తల్లి చెవి పోగులు తీసి అతడి చేతిలో పెడుతుంది. బిడ్డ వేంబును కూడదీసుకుని ఏడుస్తుంటే.. తానెప్పుడూ అలా చేయనని, పరీక్షల తర్వాత సెలవుల్లో రోజూ పనికి వెళ్లుతానని, తల్లి మాట కాదనని శివనందన్ వేడుకుంటాడు. శివ నందన్ తన బాల్యాన్ని, అమాయకత్వాన్ని మెల్లిగా కోల్పోతున్న స్థితి. పూంగొడి టీచర్‌ను అక్కలా.. లేదా తల్లిలా గౌరవిస్తానని ఆ తర్వాత శివనందన్ చెబుతాడు. పసితనపు అమాయకత్వాన్ని కోల్పోవడం ఎంతటి విషాదమో.. మనకు ఎదురైన కఠిన పరిస్థితులు ఆ ఇన్నోసెన్స్‌ను మెల్లగా కిల్ చేస్తాయి. శివనందన్‌పై కౌమారదశలోనే పెద్ద బాధ్యతలు పడతాయి. తన పసితనం గాయపడుతుంటే మనం బాధపడతాం. అట్టడుగు వర్గాలకు చేరువైన ఎర్రజెండా పార్టీ గురించీ సినిమాలో చర్చ ఉంటుంది. శివనందన్ తండ్రి పోరాటాలు అని చెప్పి తిరిగి అర్ధంతరంగా తనువు చాలిస్తే కుటుంబ బాధ్యత తల్లి మీద పడుతుంది. తాను కూడా పోతే ఎలా అనే ఆందోళన నుంచే కొడుకును చిన్నప్పటి నుంచే 'ప్రయోజకుడి'ని చేయాలని ఆరాటంతో పనికి పంపిస్తూ ఉంటుంది. పేదరికంపై పేదలే పోరాడటం, వాటి విపరిణామాలు చవిచూడాల్సి రావడం మరో విషాదం. తండ్రి పోరాట స్ఫూర్తిని సుత్తె కొడవలి బొమ్మ రూపంలో కనికి అందిస్తాడు శివనందన్. కూలి పెంచడానికి కూలీలను వేరే వెహికల్‌లో కాకుండా గెలలతో నింపిన లారీ లోడ్ పైనే పంపించాలని వ్యాపారి నిర్ణయిస్తాడు. ఓ రోజు ఓవర్‌లో డ్‌తో వెళ్లుతున్న లారీ బురదలో బోల్తా పడగా.. కార్మికులూ లారీ కింద నలిగిపోతారు. లారీ కింద చిక్కుకున్న వేంబు తన చేతిని బయటికి చాచి సహా యం అర్థిస్తున్నప్పుడు కని తాను ఇష్టపడ్డ వేంబు చేతిని పట్టుకుని పిచ్చోడిలా బయటకు లాగుతున్న దృశ్యాలు.. సీన్ మారినంత సింపుల్‌గా మన కళ్ల నుంచి చెదిరిపోవు. హృదయాన్ని బలంగా తాకే ఇలాంటి సీన్లు 'వాళై' సినిమాలో చాలా ఉన్నాయి.

# కన్నవారి పేరున సేవ చేయాలనే ఆలోచన రావాలి..







**తల్లిదండ్రులను ప్రేమించడం అలవాటు చేసుకోవాలి..**
**చిగురు మధుసూదన్ స్మారకార్థం వాటర్ ట్యాంకు ప్రారంభం.**
**చిగురు విద్యాసాగర్‌రావు ఆలోచన స్ఫూర్తిదాయకం..**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**ముత్తారం/పెద్దపల్లి,నవంబర్06(సూర్యరేఖ)** కన్నవారి పేరున పేదవారికి సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో స్వర్గీయ చిగురు మధుసుధన్ 15 వ వర్థంతి సందర్బంగా ఆయన కుమారుడు చిగురు విద్యాసాగర్‌రావు గ్రామస్తుల సౌకర్యార్థం నిర్మించిన వాటర్ ట్యాంక్,పశువుల దాహర్తీ తీర్చేలా నిర్మించిన ట్యాంకును ఆయన ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...సమాజంలో అనేక మంది తమ తల్లిదండ్రుల పేరిట సామాజిక,స్వచ్ఛంద సేవలు చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.అయితే కొంతమంది తల్లిదండ్రులను పట్టించుకోకుండా వదిలివేస్తున్న సంఘటనలు అక్కడక్కడా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.తల్లిదండ్రులను ప్రేమించడం, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని, తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. అడవిశ్రీరాంపూర్ వాసులకు తాగునీటి సమస్య తీర్చడంతో పాటు అనేక విధాలుగా ఉపయోగపడే విధంగా తన తండ్రి స్మారకంగా విద్యాసాగర్‌రావు వాటర్ ట్యాంకు నిర్మించడం చాలా గొప్పవిషయమని,ఆయన ఆలోచన స్ఫూర్తిదాయమకమన్నారు ప్రతి ఒక్కరు కన్నవారి పేరున సామాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముత్తారం బీ ఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి,మాజీ ఎంపీపీ అత్తే చంద్రమౌళి,మాజీ సింగిల్విండో ఛైర్మెన్ లు గుజ్జుల రాజిరెడ్డి,పోతిపెద్ది రమణ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,మాజీ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,మాజీ ఏఎమ్ సి ఛైర్మన్ నాంసాని సమ్మయ్య,మాజీ సింగిల్విండో వైస్ ఛైర్మన్ గట్టు రమేష్ గౌడ్,నాయకులు పప్పు చంద్రమౌళి స్వరూప,రామగాళ్ల మధుకర్,భూపెల్లి మొగిలి,మాదాసి రమేష్,ఓడ్నాల రవి, పెయ్యాల రవీందర్,గ్రామస్తులు,తదితరులు పాల్గోన్నారు.

## మండల కేంద్రంలో ఒంటి పూట బడులు..



**నిజాంపేట,నవంబర్06(సూర్యరేఖ)** మండల కేంద్రంలో కుల గణన సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ప్రాథమిక పాఠశాలలు బంద్ అయ్యాయి.కుటుంబ సర్వే ఉన్నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు మధ్యాహ్నం వరకు పిల్లలకు విద్యను అందించి,ఒంటి పూట భోజనం చేసిన తర్వాత స్కూలు బంద్ చేయడం జరిగిందని,స్కూల్ యాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్నారు.

## బాధిత కుటుంబాల అండగా బి.యన్.రెడ్డి ట్రస్ట్

**రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుల పరామర్శ..**
**ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి రూ.50 వేలు**
**మృతి చెంది కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు అందివేత..**
**బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ ఛైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 6(సూర్యరేఖ)** కూలి పనుల నిమిత్తం పత్తి తీయడానికి వేరే గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఆటోను కారు ఢీకొనడంతో ఒక మృతి చెందగా,మరి కొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. కూలి పనులు చేసుకొని నందివనపర్తికి వస్తుండగా మార్గ మధ్యలో యాచారం డిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఆవరణలో ఆటోను కారు ఢీకొనడంతో ఆటో ప్రయాణిస్తున్న అందరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. హుటాహుటిన స్థానికులు పీపుల్ ఆసుపత్రికి తరలించగా అందులో ఒకరు మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి వెంటనే అక్కడికి చేరుకొని గాయలైన వారిని పరామర్శించి తక్షణ సహాయం కింద రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. అంతేకాకుండా వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అవసరమైతే పెద్ద ఆసుపత్రికి తీసుకువెళ్లాలని కోరారు. అదేవిధంగా నందివనపర్తి గ్రామానికి చెందిన మూలి బుచ్చమ్మ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల కోసం పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం మాట్లాడుతూ...వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## ఈనెల 11 వరకు డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు




**బెల్లంపల్లి,నవంబర్ 06(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 1, 3, 5వ సెమిస్టర్ల రెగ్యులర్ బ్యాక్లాగ్ పరీక్ష ఫీజులను చెల్లించడానికి గడువును ఈనెల 11వ తేదీ వరకు పెంచినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ లు తెలిపారు.ఈ మేరకు కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఫీజు గడువు చెల్లింపు తేదీలను పొడిగించారని పేర్కొన్నారు.పరీక్ష ఫీజును ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 11వ తేదీ వరకు ఆన్లైన్లో చెల్లించవచ్చుని వివరించారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యా సంవత్సరాలు పూర్తి చేసుకుని బ్యాక్లాగ్ పరీక్షలు రాయాలనుకున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులకు సంబంధించిన విద్యార్థులు ఈ విషయమై కళాశాల కార్యాలయంలో పని వేళల్లో సంప్రదించాలని కోరారు.ఫీజులు చెల్లించిన విద్యార్థులు సంబంధిత పత్రాలను కళాశాల కార్యాలయంలో అందజేయాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ పరీక్షల నిర్వహణ అధికారిని రేష్మ సూచించారు.మరింత సమాచారం కోసం 9959269975 నెంబర్ లో సంప్రదించాలని కోరారు.

## ప్రధానమంత్రి జీవన యోజన పథకం కింద రూ.2 లక్షల చెక్కు అందజేత..



**నిజాంపేట,నవంబర్06(సూర్యరేఖ)** మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బందారం నాగరాజు గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. మృతుడు స్థానిక ఏపీజీవీబీ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకానికి అర్హుడు కావడంతో బ్యాంక్ సిబ్బంది బుధవారం మృతిని భార్య బందారం మనస్వినికి ప్రమాద బీమా రెండు లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ క్యాషియర్ రవి మనోహర్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న బీమా పథకాలను ఖాతాదారులు సద్వినియం చేసుకోవాలి, ఇటువంటి ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఇట్టి పథకాలు భరోసా కల్పిస్తాయన్నారు.చెక్కు మంజూరుకు కృషి చేసిన తాజా మాజీ సర్పంచ్ జెల్లా రజిత లక్ష్మణ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మురళీకృష్ణ, అకౌంటెంట్ స్వాతి,ఫీల్డ్ ఆఫీసర్ నిఖిల్ వెంకటేష్, బ్యాంకు మిత్ర రవి,నవీన్,జెల్లా లక్ష్మణ్ గౌడ్,జెల్ల కృష్ణ స్వామిగౌడ్,బందారం పరుశరాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ప్రారంభమైన ఇంటింటి సర్వే..




**నిజాంపేట,నవంబర్06(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ప్రారంభించారు.ఈ మేరకు మండల కేంద్రంతో పాటు చల్మేడ,నస్కల్ గ్రామలలోని పలు వార్డులో స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంపీఓ ప్రవీణ్, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ సీరియల్ నెంబర్ స్టిక్కర్ లను అతికించారు.ప్రతి ఇంటికి ఒక నెంబర్ అతికించిన అధికారులు మరో రెండు రోజుల్లో సర్వే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ సర్వే కార్యక్రమంలో ఇంటి యజమానులు ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్,పట్ట పాసు బుక్,వివరాలను అందించాలని ఇంటికి వచ్చిన అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,గ్రామ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**పెద్దపల్లి/ముత్తారం,నవంబర్06(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో పలు కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన గాధర్ల హరీష్,రామగిరి స్వామి,బోగం మల్లేశ్వరి, పోలం మొగిలి,బిస్కుల సమత లు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించాడు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశాడు.తన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి టీజీసీఏబీ భారీ విరాళం..



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 06(సూర్యరేఖ)** వరదల్లో నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టీజీసీఏబీ) సభ్యులు ముందుకు వచ్చారు.ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధికి భారీ విరాళాన్ని అందజేశారు. జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో టీజీసీఏబీ పాలకవర్గం సభ్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వారికి ఆర్థిక సహాయంగా రూ.1,51,01,116 రూపాయల చెక్ ను సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు.అనంతరం పాలకవర్గం రేవంత్ రెడ్డికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఎం టీజీసీఏబీ పాలకవర్గం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,టీజీసీఏబీ చైర్మన్ ఎం.రవీందర్ రావు,వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య,డైరెక్టర్లు సహా తదితరులు హాజరయ్యారు.

## ఎంపీ నిధులతో వీధిలైట్ల పంపిణీ..



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 06(సూర్యరేఖ)** యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో ఎంపీ నిధుల కింద వీధిలైట్లను అందించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.బడుగు,బలైన వర్గాల ప్రజల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు.రాబోయే రోజుల్లో పేదలందరికీ రేషన్ కార్డులు,డబల్ బెడ్ రూమ్ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్,దాసరి యాదయ్య హైస్కూల్ చైర్మన్ గుడుగుంట్ల కృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్,శ్రీనివాస్,బుచ్చయ్య, రాజు, ఐలయ్య, గిరి, ముత్యాలు, జంగయ్య,రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి**



**తుర్కయంజాల్,నవంబర్06(సూర్యరేఖ)** దీపావళి పండుగ సందర్భంగా బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని,రంగారెడ్డి జిల్లా ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉద్యమకారులు శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ. త్వరలోనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తాం మని,వారి కష్టం వృధా కానీయమని తెలిపారు.తప్పకుండా ఇచ్చిన మాట మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని,ఉద్యమకారులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేశ్ కుమార్,జనిగె విష్ణువర్ధన్, కారింగుల నరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాణి శ్యామల,కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్దే మా లక్ష్యం





**ప్రజల సమస్యలే మా మొదటి ఎజెండా..**
**అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన..**
**కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య**

**తుర్కయంజాల్,నవంబర్ 06(సూర్యరేఖ)**తుర్కయంజాల్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని 22వ వార్డు కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య అన్నారు.మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలో ని 22వ వార్డులో కోటి రూపాయలతో అండర్ డ్రైనేజ్ పనులకు బుధవారం 22వ వార్డు కౌన్సిలర్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోసికె ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోసికె ఐలయ్య మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఈ. బిక్షపతి,మాజీ ఎంపిటిసి ఎం.మోహన్ నాయక్,డాక్టర్ రాగ్యా నాయక్,మాజీ వార్డ్ నెంబర్ రాజు నాయక్,సాయి ప్రియకాలనీ అధ్యక్షుడు కృష్ణ, సత్యనారాయణ, శివాలయం పంతులు,వెంకట్రావు, శ్రీనివాస్ రెడ్డి, దూదిమెట్ల వెంకటేష్, బాయ్ ముత్యల శీను, వేముల శంకర్,ప్రవీణ్,పల్లె రాజు, ప్లంబర్ కృష్ణ,భాస్కర్ రెడ్డి, నల్లవెల్లి వెంకటేష్,శంకర్ నాయక్,శేఖర్ రెడ్డి,సత్యం, బోరో నాయక్, రాములు, భాస్కర్,ఎండి షఫీ, నాగరాజు, ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి





**లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేయాలి..**
**నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి..**
**కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**పెద్దపల్లి,నవంబర్06(సూర్యరేఖ)** ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నందు ప్రజలు పాల్గొని వివరాలు అందించి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ధాన్యం కొనుగోలు కేంద్రాలు,గంగారం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం, శ్రీరాంపూర్ లో నిర్మాణం అవుతున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను కలెక్టర్ పరిశీలించారు.కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు.నవంబర్ 6 నుంచి 8 వరకు హౌస్ లిస్టింగ్ పూర్తి చేసి ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు.ఏ ఇండ్లు మిస్ కాకుండా సమగ్ర సర్వే నిర్వహించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వల్ల మరిన్ని సంక్షేమ పథకాల అమలు అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల రూపకల్పన కోసం మాత్రమే ఈ సర్వే చేపడుతున్నామని, ఎటువంటి అపోహలు లేకుండా ప్రజలు పూర్తి వివరాలు అధికారులకు అందించి సహకరించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేస్తూ,నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన వెంటనే ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ధాన్యం తేమ శాతాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని,ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.పాఠశాలల పర్యటన సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలో బోధన విధానం,సమస్యలు ఏమైనా ఉన్నాయా, పాఠశాలలో ఇంకా కావాల్సిన వసతులు,పిల్లలు పెద్ద అయ్యాక ఏం అవ్వాలి అనుకుంటున్నారు,జీవిత ఆశయం మొదలగు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా మన ప్రయాణం ఇప్పటి నుంచే ప్రారంభించాలని, లక్ష్యాలను చేరుకునేందుకు మనల్ని మనం సన్నద్ధం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ చదువు,ఆటలలో ముందు ఉండాలని అన్నారు.ప్రతి రోజు కొంత నిర్దిష్ట సమయాన్ని ఇంటి వద్ద చదువు కోసం,ఆటలు ఆడేందుకు కేటాయించి దాని ప్రకారం నడుచుకోవాలని అన్నారు.విద్యార్థులు వారి ఆరోగ్యం,ఎదుగుదల పట్ల కూడా శ్రద్ధ వహించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని,జంక్ ఫుడ్ తినే అలవాట్లు తగ్గించాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి.సి.ఓ.శ్రీమాల తహసీల్దార్ వకిల్,ఎంపీడీవో, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చొరవతోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

**బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్.**



**నిజాంపేట,నవంబర్06(సూర్యరేఖ)** గత పది రోజుల క్రితం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కొరకై కొబ్బరికాయలు కొట్టి పది రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్దయ్యాయి.ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలని లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పిలుపనివ్వడంతో బుధవారం ప్రభుత్వం దిగివచ్చి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నామని బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు రంజిత్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ అబ్దుల్ అజీజ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కొబ్బరికాయలు కొట్టి 15 రోజులు గడుస్తున్నా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ఈ అకాల వర్షాలకు వరి ధాన్యం తడిసి పోయిన ప్రభుత్వం పట్టించుకోవడం దారుణమని,మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి చొరవతోనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు ఏనాడు కష్టం కలగకుండా చూసుకుందని, సకాలంలో రైతులకు రైతుబంధు,రైతు బీమా,రైతుల ఉచిత కరెంట్ అందించిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు.కొనుగోలు కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభించినప్పటికీ కాంట అయిన వరి ధాన్యం బస్తాలను త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించాలన్నారు.లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## ఐఎన్ టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కొంగారి లింగం



**ఇబ్రహీంపట్నం,నవంబర్ 6(సూర్యరేఖ)** ఐఎన్ టియుసి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన మొగుళ్ళ రాజి రెడ్డిని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొంగారి లింగం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సత్కరికి సన్మానించారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న 20 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టివేత..



**పెద్దపల్లి,రామగుండం,నవంబర్06(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా అంతర్గం మండలం పెద్దంపేట్ నుండి అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు.టాస్క్ ఫోర్సు సిఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ లచ్చన్న,టాస్క్ ఫోర్సు సిబ్బంది అంతర్గం మండలం పెద్దంపేట గ్రామంలో నుండి బొలెరో వాహనం నెంబర్ ఏపీ 29 7937 వాహనంలో మహారాష్ట్రకి అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాల్ల పిడియస్ రైస్ ని మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం నాజిర్ పల్లి బ్రిడ్జి వద్ద పట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిందితులు పాస్తాము రాంచందర్,రెవిల్లి ప్రశాంత్ లుగా తెలిపారు.స్వాధినపరుచుకున్న 20 క్వింటాళ్ల పిడిఎస్ రైస్,బొలెరో వాహనం,నిందితులు నుంచి 2సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం జైపూర్ పోలీస్ స్టేషన్లో అప్పగించిన్నట్లు తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి:

**ఎం.భాస్కర్ రెడ్డి**



**గండిపేట,నవంబర్ 06** విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిస్కం విద్యుత్ ఉద్యోగుల 1104 సంఘం కంపెనీ అడిషనల్ సెక్రెటరీ ఎం.భాస్కర్ రెడ్డి అన్నారు. బుధవారం టిజిఎస్ పిడిసిఎల్ఆర్ జోన్ సిజిఎం పాండ్య నాయక్ ను మర్యాదపూర్వకంగా ఆయన 1104 యూనియన్ నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలను వివరించారు.రంగారెడ్డి జోన్ చీఫ్ ఇంజనీర్ ఎల్ పాండ్యని 110 సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ బాడీమర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఉద్యోగుల వివిధ సమస్యలపైన క్లుప్తంగా వివరించడం జరిగింది.విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులు,ఓబిడి మెటీరియల్స్ ,సబ్ స్టేషన్ ఆపరేటర్స్,స్పాట్ బిల్లింగ్,ఫీల్డ్,మొదలగు సమస్యల పట్ల చీఫ్ ఇంజనీర్ కి చెప్పడం జరిగింది.ఈ అంశాలన్నింటినీ సమస్యల పట్ల సిజిఎం పాండ్యా నాయక్ సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 1104 కంపెనీ అడిషనల్ సెక్రటరీ, సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, సైబర్ సిటీ సర్కిల్ రీజినల్ ప్రెసిడెంట్ శ్రీ రామ్ మోహన్,రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్,సైబర్ సిటీ సర్కిల్ ఆఫీసు సెక్రటరీ గౌస్,ఇబ్రహీం బాగ్ డివిజన్ ప్రెసిడెంట్ రత్నం,సెక్రటరీ మూర్తి, గచ్చిబౌలి డివిజన్ ప్రెసిడెంట్ లింగుస్వామి,సెక్రటరీ రవికిరణ్, కొండాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ భిక్షపతి,సెక్రటరీ కుమార్,నాయకులు,కార్మికులు పాల్గొన్నారు.

## రామాయంపేటలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన

**మెదక్ ఆర్డీవో రమాదేవి**



**రామాయంపేట,నవంబర్ 06(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ పురపాలక సంఘం రెండవ వార్డులో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణ సర్వే ప్రారంభమైంది.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా ఆర్డీవో రమాదేవి రామాయంపేట మండల తహసిల్దార్ రజని కుమారి బుధవారం ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ...సర్వేలో ఏలాంటి తప్పులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.అధికారులు అడిగినటువంటి ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రజనీకుమారి ఆర్ఐ.గౌస్ మొయినుద్దీన్,సర్వే సూపర్వైజర్ శ్రీధర్ రెడ్డి,వార్డు అధికారి శ్రీనివాస్,నవీన్,సర్వే సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడలోని పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం





**రాజేంద్రనగర్,నవంబర్06** వేధపండితుల మంత్రోచ్ఛరణల మధ్య హైదర్‌గూడలోని శ్రీ పోచమ్మ దేవాలయ పునః నిర్మాణానికి పూజలు బుధవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. తెల్లవారుజాము నుంచే దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు భారీగా ఏర్పాట్లు చేశారు. దేవాలయంలో హెూమాన్ని నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. హైదర్‌గూడ పోచమ్మ దేవాలయం పుననిర్మాణం సందర్భంగా హైదర్‌గూడలో పండుగ వాతావరణం నెలకొంది. కోరిన కోరికలు తీర్చే చారిత్రాత్మకమైన పోచమ్మ దేవాలయాన్ని అధునాతన పద్దతిలో అభివృద్ధి పరచనున్నామని దేవాలయ కమిటి సభ్యులు వెల్లడించారు.దాతల నుంచి విరాళాలను సేకరిస్తున్నామని దేవాలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందించాలని కోరారు.ఈ పూజల్లో సోమారం రాజ్‌కుమార్,సోమారం రవీందర్,వనం నర్సింహ్మా, బాలసుబ్రహ్మణ్యం,కొలన్ సుభాష్‌రెడ్డి, బాలమురళీకృష్ణ,శ్రీకాంత్, సోమవారం శ్రీనివాస్, ప్రణవ భక్త సమాజం సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలి






**పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణు.**

**పెద్దపల్లి/సుల్తానాబాద్,నవంబర్06(సూర్యరేఖ)** కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి,భూపతి పూర్,ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ...జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని,ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు,వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేయాలని,ప్రమాణాల ప్రకారం 17 తేమ శాతం రాగానే వరి కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని,ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని, కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం




**మంచాలలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం..**
**బుగ్గ జాతరపై అధికారులతో సమీక్ష సమావేశం..**
**సమగ్ర ఇంటింటి సర్వేను ప్రారంభం..**
**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**ఇబ్రహీంపట్నం,నవంబర్ 06(సూర్యరేఖ)** ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ దేయమని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.సమగ్ర ఇంటి సర్వేను ప్రారంభోత్సవం సందర్భంగా మంచాల మండల ఆరుట్ల గ్రామంలో సమగ్ర ఇంటింటి సర్వేను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభంతోపాటు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు.అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో బుగ్గ జాతర పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కోసమే పని చేస్తుందని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడికి న్యాయం చేసే విధంగా కృషి చేస్తుందని తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వే ముఖ్య ఉద్దేశం ప్రతి వ్యక్తి ఆర్థికంగా,సామాజికంగా, విద్యా పరంగా,కుల పరంగా పూర్తిస్థాయి సమాచారాన్ని సేకరించి ప్రతి కుటుంబాని ఆదుకునే విధంగా ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి కుటుంబ సభ్యులు అధికారులకు సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ద్వారా ప్రభుత్వం మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు.రుణమాఫీ కాని రైతులకు కూడా త్వరలో రుణమాఫీ చేస్తామని అన్నారు.మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం 2500 త్వరలో ఇస్తామని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియం చేసుకోవాలని,దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మదుసూదన్ రెడ్డి,సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి,మాజీ సర్పచ్ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపిటిసి పోరం అధ్యక్షుడు,ఎడమ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరి కుప్పల సుధాకర్,ఆర్డీవో అనంత రెడ్డి,ఏసిపి రాజు, ఎంపీడీవో బాలశంకర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



**శంకర్‌పల్లి,నవంబర్ 06(సూర్యరేఖ)** శంకర్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు సిబ్బందిని తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత గురించి ఆరా తీసి,పాఠశాల పరిశుభ్రతలో శ్రద్ధ వహించాలని సూచించారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు తగిన సలహాలు,సూచనలు చేశారు. తరగతి గదులలో ఉన్న ప్యానల్ బోర్డులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.పాఠశాలలో గ్రంథాలయాన్ని అభివృద్ధి పరచుకోవడానికి లక్ష రూపాయల విలువ గల పుస్తకాలను ప్రభుత్వం నుండి అందజేస్తానని తెలియజేశారు.పాఠశాలలో గల క్రీడా స్థల అభివృద్ధికి, క్రీడ సామాగ్రికి రూ.5 లక్షలు విరాళంగా ఇప్పిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్,చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ,తహాశీల్దార్ సురేందర్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు ఉన్నారు.

## కోనాపూర్ లో పర్యటించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య




**రామాయంపేట, నవంబర్ 06(సూర్యరేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య పర్యటించారు. ఈ మేరకు వారు ఎస్సీ కార్పొరేషన్ న్యాక్ మహిళ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ ద్వారా మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వడంపై అవగాహన పట్ల పలు విషయాలను కుట్టు మిషన్ శిక్షణ మహిళలను అడిగి తెలుసుకున్నారు.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కె.విద్యసాగర్, రామాయంపేట పట్టణ ఎస్ఐ బాలరాజు,కుట్టు మిషన్ శిక్షణ మహిళలు,కోనాపూర్ గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బండమీది వంశీ కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం..

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు..**



**రామయంపేట,నవంబర్06(సూర్యరేఖ)** అక్కన్నపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త బండమీది స్వామి కుమారుడు బండమీది వంశీ ఇటీవల హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి తన వంతు సహాయంగా రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.అలాగే బీఆర్ఎస్ పార్టీ మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటరెడ్డి తిరుపతిరెడ్డి తన వంతు సహాయంగా రూ.5 వేలు మృతిచెందిన కుటుంబానీకి అందజేయమని గ్రామ పార్టీ నాయకులను ఆదేశించడం జరిగింది.వారి ఆదేశాల మేరకు పదివేల రూపాయలు మృతి చెందిన కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చిట్టిమల్లి నరేందర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా నాయకులు వగ్గు శ్రీకాంత్ సాగర్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు పాపయ్యగారి నరసింహులు, తాటిపల్లి రాంకి, బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షులు దొమ్మాట శ్రావణ్ గౌడ్,వగ్గు నిఖిల్ సాగర్, కుమ్మరి శ్యామయ్య,తదితరులు అంత్యక్రియ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం



**తుర్కయంజాల్,నవంబర్06(సూర్యరేఖ)** తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సంక్షేమ కోసం రాష్ట్ర కమిటీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బోసు పల్లి వీరేశ్ కుమార్ ను రాష్ట్ర కమిటీ నియమిస్తూ ప్రకటించటమైనది.

# రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ..





**ఈనెల 9వ తేదీ రైతుల సమస్యలపై కొల్చారంలో మాజీమంత్రి హరీష్ రావుతో కలిసి ధర్నా..**

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**కొల్చారం,నవంబర్06(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై మాజీ మంత్రి హరీష్ రావుతో కలిసి 9 వ తేదీన మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం తాహసిల్దార్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.బుధవారం ఆమె కొల్చారం మండలం కేంద్రంలో ధర్నా చేసే స్థలాన్ని కొల్చారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కొల్చారం మండలం చిన్న ఘనపూర్ గ్రామంలో తల్లి తెలంగాణ విగ్రహావిష్కరణకు మాజీమంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలసి ప్రారంభిస్తారని ఆమె తెలిపారు.కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై రైతుల పక్షాన నిలబడి బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని ఆమె అన్నారు.ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పది నెలలు కలుస్తున్నప్పటికీ రైతులకు రైతుబంధు ఇచ్చిన పాపాన పోలేదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆరోపించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా,యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు,మాజీ డిసిసి చైర్మన్ నరేందర్ రెడ్డి, ముత్యం ప్రవీణ్ కుమార్,యువ నాయకుడు రవితేజ రెడ్డి,ముత్యంగారి సంతోష్ కుమార్,కాశీనాథ్,ఆరే రవీందర్,ఏడుపాయల మాజీ డైరెక్టర్ యాదగౌడ్, చిట్యాల యాదయ్య,చిన్న ఘనపూర్ సొసైటీ వైస్ చైర్మన్ రాజుగౌడ్,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

**సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్**




**సిద్దిపేట,నవంబర్ 06(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించి, బాధ్యతతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్అన్నారు.సిద్దిపేట రూరల్ మండలంలోని నర్సాపూర్ డబల్ బెడ్ రూమ్ కెసిఆర్ కాలనీ వాసులకు రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ నిబంధనల గురించి సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబందనలు పాటించాలని సూచించారు.డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు రాజీవ్ రహదారి ఎక్కేటప్పుడు చాలా జాగ్రత్తగా ఎక్కాలని,రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున రోడ్డుకు ఇరువైపులా వాహనాలు వెళుతున్నాయా లేదా చూసుకొని రోడ్డు దాటాలని సూచించారు. రాంగ్ రూట్లో రావడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో రాంగ్ రూట్లో రాకుండా వాహనాలను నడపకూడదని సూచించారు. కొంతమంది రాంగ్ రూట్లో వస్తున్నారని రాంగ్ రూట్లో వచ్చే వారిపై ఎంవి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదం వల్ల చాలా మంది జీవితాలూ విచ్చిన్నం అయ్యాయని, వాహనదారులు డాబా యజమానులు వర్కర్లు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహానాలు నడపాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ మధ్యకాలంలో మానవతప్పిదం ఓవర్ స్పీడ్ హెల్మెట్ లేకుండా వాహానాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతని సూచించారు.ఈ కార్యక్రమంలో రోడ్ సేఫ్టీ కమిటీ మెంబర్లు టూ టౌన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి, ట్రాఫిక్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి





**జిల్లా కలెక్టర్ మానుచౌదరి**

**సిద్దిపేట,నవంబర్06(సూర్యరేఖ)** సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వేకు ప్రజలు సహకరించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సామజిక,విద్యా,ఉగ్యోగ, రాజకీయ,కుల గణనలో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో నిర్వహించిన సర్వేను బుధవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సర్వేకు క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకొని,సర్వే చేస్తున్న తీరును పరిశీలించి ఇంటి యజమానులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి, రాజకీయ,కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. బుధవారం నుండి శుక్రవారం వరకు మూడు రోజులు ఇండ్ల సర్వే నిర్వహించి యజమానుల పేర్లను నమోదు చేసి ఇంటింటికీ స్టిక్కర్ అతికించడం జరుగుతుందని,9వ తేదీ శనివారం నుండి ప్రభుత్వం రూపొందించిన నిర్దిష్టమైన ఫారంలో ఇంటిలోని ప్రతి ఒక్కరి సమగ్ర సామాజిక, విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ,కులగణన నిర్వహించడం జరుగుతుందని సంపూర్ణ సమాచారాన్ని మీ వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు అందిస్తారని తెలిపారు. ఇంటింటి సర్వే చేసేందుకు జిల్లాలలో 2538 మంది ఎన్యూమరేటర్లను,252 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని వెల్లడించారు.ఈ సర్వేను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో తాహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిపీలు, నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారులు,డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు, జిల్లా మొత్తం జిల్లా అదనపు కలెక్టర్,లోకల్ బాడీస్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు.ఈనెలాఖరులోగా సర్వే పూర్తి చేసి ఏ రోజుకారోజు సర్వే వివరాలను ఆన్లైన్ లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ తాసిల్దార్ వెంకట్ రెడ్డి,సర్వే సూపర్వైజర్, ఎన్యూమరేటర్ ఉన్నారు.

## గుర్తుతెలియని మగ వ్యక్తి అస్తిపంజరం గుర్తింపు..

**సిద్దిపేటనవంబర్06(సూర్యరేఖ)** గుర్తుతెలియని మగ వ్యక్తి అస్తిపంజరం లభ్యం అయినా ఈ ఘటన సిద్దిపేట రూరల్ ఎన్సాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.లక్ష్మి కౌసల్య పెట్రోల్ పంపు వెనకాల గల బొలగం సురేష్ స్థలంలో గుర్తుతెలియని అస్తిపంజరం చూసి సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఘటనా స్థలానికి ఎస్సై విద్యాసాగర్ చేరుకొని పరిశీలించారు.వివరాల ప్రకారం...గుర్తుతెలియని మగ వ్యక్తి అస్తిపంజరం గుర్తించడమైనది.సుమారు 50 నుండి 60 సం, వయస్సు గల మగ వ్యక్తి అందాజ ఆరు నెలల క్రితం చనిపోయినట్లుగా ఆనవాళ్లు ఉన్నాయని తెలిపారు. మృతుడికి గడ్డం ఉండిపై దవడ రెండు పళ్ళు ఊడిపోయి ఉన్నాయని,బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని సూచించారు.మృతుడు ఆరు నెలల క్రితం చనిపోగా ఉంటాడని,పూర్తిగా కుళ్ళిపోయి ఎముకలు మాత్రం ఉన్నాయని తెలిపారు.ఎవరైనా మృతిని ఆచూకీ తెలిసినవారు ఉంటే సిద్దిపేట త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు తెలిపారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..



**సిద్దిపేట,నవంబర్ 06(సూర్యరేఖ)** కుకునూరుపల్లి మండలంలోని లకుడారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాలపై కుకునూరుపల్లి ఎస్ఐ పి.శ్రీనివాస్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేసి చెప్పమంటే చెప్పకూడదని సూచించారు.ఒకవేళ సైబర్ నేరం జరిగినట్టు గమనిస్తే 1930 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, సోషల్ మీడియాలో వదంతులు నమ్మకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు.మహిళలకు సంబంధించిన రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు.పాఠశాల రాజీవ్ రహదారి ప్రక్కన ఉండడం వలన విద్యార్థులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జానకి రామ్ రెడ్డి,ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పంటను ధ్వంసం చేసిన నిందితులపై చర్యలు తీసుకోవాలి..



**శివంపేట్ నవంబర్ 06(సూర్యరేఖ)** శివంపేట్ మండలం తాళ్లపల్లి తండాలో టమాట పంటతో పాటు డ్రిప్ పైపులను ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బాధితులు లంబాడి పద్మ,గన్యా దంపతులు కోరారు.దాతల కాలం నుంచి 1.35 ఎకరాల్లో డ్రిప్ ఏర్పాటు చేసి టమాట పంటను సాగు చేస్తున్నారు.అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పంటను ధ్వంసం చేశారని వివరించారు.ఈ విషయంలో శివంపేట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన మెదక్ ఆర్డీఓ రమాదేవి



**రామాయంపేట,నవంబర్06(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకాన్ని,వరి ధాన్యాన్ని మెదక్ ఆర్డీఓ రమాదేవి రామాయంపేట,మండల తహసిల్దార్ రజనీకుమారి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని పూర్తి స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తుందని వారు తెలిపారు.వరి ధాన్యం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనలు చందవద్దని రైతులకు ఆదేశించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని మార్కెట్ కమిటీ యార్డు అధికారులు త్వరగా రైస్ మిల్లులకు తరలించాలని వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో క్షయ వ్యాధి భారం తగ్గలేదా !

అంటువ్యాధుల్లో క్షయ లేదా టిబి ప్రమాదకరమైనది, ప్రాణాంతకమైనదిగా గుర్తించబడింది. ప్రధానంగా ఊపిరితిత్తులకు వచ్చే టిబి అంటువ్యాధి "మైకోబ్యాక్టీరియమ్ ట్యుబర్క్యులోసిస్" బ్యాక్టీరియా వల్ల సంక్రమిస్తుంది. వ్యాధి సోకిన రోగులు దగ్గడం, తుమ్మడం, మాట్లాడడం, నవ్వడం లాంటివి చేసినపుడు సమీపంలో ఉన్న ఇతరులకు సోకుతుంది. చికిత్సలో భాగంగా 4-రకాల యాంటీ బ్యాక్టీరియల్ మందుల కలయికతో టిబిని నయం చేస్తారు.ఇలాంటి ట్యుబర్క్యులోసిస్ లేదా టిబి వ్యాధి నివారణ, నిర్ధారణ, చికిత్స, కట్టడికి భవిష్యత్తు ప్రణాళికలు లాంటి అంశాలను అధ్యయనం చేసి 29 అక్టోబర్ 2024న ఐరాస-డబ్ల్యూహెచ్ఓ సంస్థ "గ్లోబల్ టిబి రిపోర్ట్-2024"ను జెనీవాలో విడుదల చేసింది. టిబి వ్యాధి భారం భారత్‌లో క్రమంగా తగ్గుతున్నట్లు స్పష్టం అవుతున్నప్పటికీ ప్రపంచ దేశాలతో పోల్చితే భారత్‌లో టిబి కేసులు అత్యధికంగా నమోదు కావడం కొంత

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,